# అధ్యాయము 15

# అబ్రాహాముతో దేవుని భూనిబంధన

తూర్పున ఉన్న రాజులకు పైన అబ్రాహాము యొక్క విజయమునకు మరియు సొదొమ రాజు మరియు యెరూషలేము మతపర రాజైన మెల్కీసెదెకుతో ఆయన సమావేశమునకు మధ్య ఎంత సమయం గడచినదో అనిశ్చితంగా ఉంది. విరామ సమయము ఎంతైనప్పటికీ, 13:14–17 నుండి నిశబ్దంగా ఉన్న స్వరము మరలా మూల పురుషుడుతో మాట్లాడింది.

## దేవుని వాగ్దానములు మరియు విశ్వాస ప్రత్యుత్తరం (15:1–6)

**[1]ఇవి జరిగినతరువాత యెహోవా వాక్యము అబ్రామునకు, దర్శనమందు వచ్చి– అబ్రామా, భయపడకుము, నేను నీకు కేడెము, నీ బహుమానము అత్యధికమగునని చెప్పెను. [2]అందుకు అబ్రాము– ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిననేమి? నేను సంతానము లేనివాడని పోవుచునన్నానే; దమస్కు ఎలీయెజెరే నాయింటి ఆస్తి కర్తయగును గదా. [3]మరియు అబ్రాము– ఇదిగో నీవు నాకు సంతానమియ్యలేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా [4]యెహోవా వాక్యము అతని యొద్దకు వచ్చి– ఇతడు నీకు వారసుడు కాడు; నీ గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు నీకు వారసుడగునని చెప్పెను. [5]మరియు ఆయన వెలుపలికి అతని తీసికొని వచ్చి– నీవు ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి– నీ సంతానము ఆలాగవునని చెప్పెను. [6]అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను.**

**వచనము 1. యెహోవా వాక్కు అబ్రామునకు దర్శనమందు వచ్చి** అను వ్యక్తీకరణము ఒక ప్రవక్తకు ప్రవచనమును లేదా ఒక సందేశమును పరిచయం చేసేటప్పుడు ఉపయోగించే సాధారణ సూత్రం (యిర్మీయా 1:2; యెహెజ్కేలు 1:3;

హోషేయ 1:1; యోనా 1:1). దేవుడు పితరులతో అదే విధముగా వారి విరోధులతో సంభాషించడానికి కొన్నిసార్లు ఒక దర్శనమును లేదా ఒక కలను ఉపయోగించెను (20:3, 6; 28:12; 31:10, 11, 24; 37:5–10; 46:2).

దేవుడు 20:7లో అబ్రాహామును "ఒక ప్రవక్త" అని సూచించారు. తరచూ తప్పుగా అర్థం చేసుకునే ఈ పదమును స్పష్టపరచాలి. "ప్రవక్త"కు సాధారణ హెబ్రీ పదము נָבִיא (*nabi'*) మరియు దాని అర్థం "ప్రతినిధి,"[1] అంటే ఇతరుల తరుపున మాట్లాడేవారు. దీనికి ఉదాహరణ దేవుడు మోషేను ఐగుప్తుకు తిరిగి రమ్మని పిలిచినప్పుడు కనిపిస్తుంది. ఈ పిలుపు నుండి తప్పించుకునేందుకు మోషే సాకులు చెప్పాడు—ప్రధానంగా తన అసమర్థతను గురించి చెప్పాడు. అయినను, దేవుడు మోషే సంకోచం వలన మరల్చబడలేదు. రెండు వేర్వేరు సందర్భాలలో, ఆయన తన మాటలను మోషేకు ఇచ్చెదనని వాగ్దానం చేసి తద్వారా క్రమంగా అవి మోషే అహరోనుకు తెలియజేస్తాడు; అప్పుడు అతని సహోదరుడు ప్రజలతోను మరియు ఫరోతోను మాట్లాడుతున్నప్పుడు ఆయన "బూర" వలె లేదా "ప్రవక్త" వలె పనిచేస్తాడు (నిర్గమ. 4:15, 16; 7: 1,2).

ఆపై, ఒక బైబిల్ ప్రవక్త, భవిష్యత్తు సంఘటనల గురించి "ముందుగా తెలియజేసే" వాడనే కాకుండా వాక్యమును బోధించేవాడు లేదా "మొదలగునవి చెప్పేవాడు" అని కూడా అర్థం. వాస్తవానికి, దేవుని ప్రవక్తలు కొన్నిసార్లు భవిష్యత్తుని గురించి "నాశన ప్రవచనాలలో" లేదా "నిరీక్షణ ప్రవచనాలలో" మాట్లాడారు. అయితే, వారి ప్రధానమైన ధర్మము ఏమనగా దేవుని వాక్యమును ప్రకటించుట లేదా బోధించుట, దేవుడు ఎవరు మరియు ఆయన తన ప్రజలను దీవించుటకు ఏమి చేసెను అను దానిని గురించి సాక్ష్యమిచ్చుట. ఆయన వారి వాక్కులకు మరియు కార్యాలకు బాధ్యత కలిగి ఉంటాడని మరియు తీర్పుతీరుస్తాడు అను దాని గురించి కూడా తెలియపరచాలి. అబ్రాహామునకు తూర్పు నుండు నలుగురు రాజులపైన విజయం ఇచ్చిన (14:22–24) నిజదేవుడును సర్వోన్నతుడునైన యెహోవాను గురించి సాక్ష్యమిచ్చినప్పుడు నిజానికి అతడు ప్రవక్త యొక్క పనిని నెరవేర్చాడు.

దేవుడు అబ్రాహామును భయపడవద్దని మందలించాడు ఎందుకంటే దేవుడు తన కేడెమని (ద్వితీ. 33:29; 2 సమూ. 22:3, 31; కీర్తనలు 3:3; 7:10; 84:11 చూడండి) మరియు తన బహుమతి చాలా గొప్పదని అతనికి హామీ ఇచ్చాడు. అబ్రాహాము ఈ సమయంలో ఎందుకు భయపడ్డాడో వ్రాయబడలేదు. తన శత్రువులు రెండవ యుద్ధం కోసం తిరిగి వస్తారని అబ్రాహాము భావించాడు అని కొందరి అభిప్రాయం; కాని అబ్రాహాము యొక్క వ్యక్తిగత సైన్యము ద్వారా ఓటమి మరియు తరువాత ముగ్గురు అమోరీ సోదరుల దళాల ద్వారా ఇది లేనట్లు తెలుస్తుంది. దేవుని యొక్క రూపము అబ్రాహాముకు భయానకమైనది (15:12) రక్షణను గూర్చిన ఆయన అనంతర ప్రకటనలు కూడా తన ప్రజలను

బలహీనపరచే విధంగాలేవు అని మరికొందరి అభిప్రాయము (21:17; 26:24; 43:23; 46:3; నిర్గమ. 3:6). దేవుని ఉనికి గొప్ప విశ్వాసవీరుల హృదయంలో ఉన్న భయమును కొట్టివేసినప్పటికీ, 1వ వచనములో చెప్పబడిన భయమును 12 నుండి 21 వచనములలో చెప్పబడిన దర్శనమును, అది ప్రొద్దుగ్రుంకిన తరువాత జరిగిన దర్శనము, ఈ రెండింటిని కలపడానికి మనకి నిజమైన కారణంలేదు.

ఈ వాక్యము యొక్క సహజ అవగాహన ఏమిటంటే అబ్రాహాము భయము తన హృదయంపై ఉన్నటువంటి బరువైన భారం మీద ఆధారపడివుంది: అది భౌతికమైన వారసుడు లేకపోవడం. దేవుడు పితరునికి "కేడెము" మరియు "బహుమతిని" అందజేయువాడు తానే అని అబ్రాహాముతో రూఢీపరచినప్పుడు, అబ్రాహాము తనకు ఇబ్బంది కలుగజేసే వాటిని వెళ్లగ్రక్కాడు. అతను స్పష్టంగా ఇలాటి ఆలోచనలపై ఆధారపడియుండవచ్చును: "దేవుడు నాకు కనాను దేశమును వాగ్దానము చేసెను మరియు నా శత్రువుల నుండి నన్ను విడిపించెను ఇది అద్భుతమై ఉంది. ఆయన నన్ను గొప్ప గొర్రెల మందలతో మరియు ఆస్తులతో సమృద్ధి పరచెను—కాని నా ఆస్తులకు వారసత్వంగా కుమారుడు లేకుంటే ఏమి లాభం?" అందువలన, దేవుడు అబ్రాహాముతో "భయపడకుము" అని నివేదించినప్పుడు, అతను మరియు శారా వయస్సులో పండి మరియు పిల్లలు లేనప్పటికీ, వారి యొక్క దీవెనలకు వారసత్వంగా ఒక కుమారుడు పుడతాడు (15:4, 5) అను మాటలు ఆదరణ మరియు అభయమిచ్చేవిగా ఉన్నవి.

**వచనము 2**. దేవుడు అబ్రాహామును మొదటిగా పిలచినప్పటికీ, ఆ యువకుడు ఊరు అనే గ్రామమును విడిచి, దేవుడు ఆయనను గొప్ప జనముగా చేసి, భూమియొక్క సమస్త వంశములను ఆయన సంతతి ద్వారా ఆశీర్వదించి (వారసులు— ముఖ్యముగా, క్రీస్తు; గలతీ. 3:16) అతనికి కనాను దేశమును ఇస్తానని వాగ్దానము చేసిన సమయానికి అనేక సంవత్సరములు గడచినవి (11:31; 12:1–3; 13:15, 17; 15:7).[2] భవిష్యత్తులో అనేక జనములకు తండ్రిగా చేస్తానన్నప్పుడు అతడు శారా ద్వారా తనకు ఎప్పుడూ పిల్లలు కలుగరని, తనకు ఇవ్వబడిన నిరీక్షణను కోల్పోయాడు. అందువలన, అతను చివరకు తనను కలవరపెట్టుచున్న దానిని దేవునికి వెల్లడిపరచెను: **తనకు పిల్లలు లేరనే** వాస్తవం నుండి ఆ యొక్క లోతైన నిరాశ కలిగింది. (తన) ఇంటి వారసుడు **దమస్కు యొక్క ఎలియాజర్** అని ఆయన పేర్కొన్నాడు.[3]

בֶּן־מֶשֶׁק (*ben mesheq*) యొక్క భాషాంతరము "వారసుడు" అనునది కొంత వరకు సందేహాస్పదమైనది. ఈ హెబ్రీ వ్యక్తీకరణం పాత నిబంధన గ్రంథములో విశిష్టమైనది; కాబట్టి ఇది వివిధ రకాలుగా అన్వయించబడింది. *ben mesheq*కు

శబ్దార్థ ప్రకారముగా "సంపాదించిన కుమారుడు" అని అర్థం. ఈ అన్వయమునకు బదులుగా, అత్యంత ఆధునిక ఆంగ్ల భాషాంతరములలో "వారసుడు" అని ఉంది.[4] ఈ ప్రతిపాదికము, 15:3లో ఉన్న సాధారణ పదమైన "(ఒక)వారసుడు" (יָרַשׁ, *yarash*) అనుదానితో ఈ పదము సమాంతరముగా నిలుస్తుందనే వాస్తవంపై ఆధారపడి ఉంది.[5]

**వచనము 3**. అబ్రాహాము తన ఇంటిలో ఒక బానిసగా జన్మించిన దమస్కు యొక్క ఎలీయాజరును దత్తతు తీసుకొని, అతనిని తన వారసునిగా చేసికొనెను. ఇది పురాతన మెసొపొతమియ సంప్రదాయ ప్రకారముగా సొంత సంతానం లేని వారు ఒక బానిసను వారి వారసత్వముగా దత్తతు తీసుకొనవచ్చును అనుదానితో అనుసరణ కలిగివుంది. దత్తపుత్రుడు తన నూతన తల్లిదండ్రులు నివసించినంత కాలము వారి పట్ల బాధ్యత కలిగి ఉండి, వారి మరణానంతరం సరియైన భూస్థాపనము చేయాల్సి ఉంది. ఆ తరువాత వారి ఆస్తిని వారసత్వంగా పొందుకుంటాడు. ఒకవేళ దత్తతు తీసుకున్న తరువాత సొంత కుమారుడు జన్మిస్తే, అప్పుడు దత్తపుత్రుడిని బలవంతముగా ప్రక్కకు తోసివేసి అతడు ప్రధాన వారసుడౌతాడు.

సహజ కుమారులు లేనందువలన బానిసను దత్తతు తీసుకునే ఆచరణ నుజి ఫలకములు ద్వారా దృఢపరచబడింది. వేలల్లో లెక్కపెట్టబడిన క్రీ.పూ. 15వ శతాబ్దం నాటి ఈ బంకమట్టి ఫలకములు, 1925 నుండి 1931 మధ్య ఈశాన్య మెసొపొతమియలోని నుజిలో కనుగొన్నారు. పశ్చిమ ఆసియా సంస్కృతి స్థిరమైన స్వభావం కలిగినందువలన, అబ్రాహాము సమయానికి కొన్ని వందల సంవత్సరాల తరువాత ఈ ఫలకములు పేర్కొనబడినవి, అయినప్పటికీ అవి మేళనపరచిన తేదీకి ఇరువైపులా కొన్ని సంవత్సరాలుగా ఆచరిస్తున్న జీవిత ప్రమాణాలను మరియు సంకేతాలను ప్రతిబింబిస్తున్నాయి.[6]

**వచనము 4**. ఎలియాజరు పెంపుడు వారసుడుగా ఉండే అవకాశాన్ని **దేవుడు** తిరస్కరించాడు. దానికి బదులుగా, తన సొంత మాంసము మరియు రక్తము నుండి, (తన) గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు తనకు వారసుడగునని దేవుడు ధృడంగా వాగ్దానం చేసెను. 16వ అధ్యాయములో చూసిన ప్రకారముగా, శారా గర్భం దరించే సామర్థ్యం లేనందువలన ఇది క్లిష్టమైన సమస్యగా కనిపిస్తుంది. ఒక క్షణం పాటు దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానం తనకు మాత్రమే పరిమితం కాదు గాని తరువాత తరాలకు కూడా వర్తిస్తుంది అని చెప్పి అబ్రాహాము యొక్క సందేహమును నిమ్మళపరచెను.

**వచనము 5**. **దేవుడు (అబ్రాహామును)** వెలుపలికి తీసుకొని వచ్చి **ఆకాశమువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుమని** అతనిని సవాలు చేసెను. అలా చేయుట ద్వారా, దేవుడు తన అవధారణను పితరుని శరీరము (15:4) నుండి **నీ సంతానము ఆలాగావునని** చెప్పుట ద్వారా లెక్కించలేని సంతనముపైకి

మళ్ళించెను (22:17; 26:4 చూడుము). వాస్తవానికి, అబ్రాహాము నక్షత్రములను లెక్కించలేడు మరియు ఆయన వంశం ద్వారా వచ్చే గొప్ప సంఖ్యగల సంతతిని ఊహించలేడు. విశ్వాసము ద్వారా వచ్చే అసంఖ్యాక సమూహమైన ఆత్మీయ కుమారుల యొక్క లెక్క కూడా తెలిసుకోలేడు (గలతీ. 3:26–29).

**వచనము 6**. ఈ విస్తరించిన వాగ్దానమునకు ప్రత్యుత్తరంగా, **అబ్రాహాము యెహోవాను నమ్మెను**. అబ్రాహాము యెహోవాను నమ్మటం ఇది మొదటిసారి కాకపోయినప్పటికీ, క్రియా రూపంగా "నమ్మకం" (אָמַן, *'aman*) అని లేదా నామవాచకం రూపంగా "విశ్వాసం" అనునవి ఇక్కడ బైబిల్లో మొదటిసారి కనిపిస్తాయి. అతని విశ్వాసయాత్ర చాలా కాలం క్రితం దేవుడు అబ్రాహామును మొదటిసారి ఊరు నుండి పిలిచినప్పుడే మొదలైంది (11:31; 15:7; అపొ. 7:2) మరియు అది హారానులో అతనిని పిలిచినప్పుడు పునరుద్ధరించబడింది (11:31–12:5). అయితే, అబ్రాహాము "యెహోవాను నమ్మెను" అను ధృవీకరణ మరింత నిర్ణయాత్మక విశ్వాసాన్ని సూచిస్తుంది, అది అతను యెహోవా యందు విశ్వాసముంచెను అని అర్థం.[7] "యెహోవా"కు (יהוה, *YHWH*) ముందు విభక్తి ప్రత్యయము "లో" (בְּ, $b^e$) అనేది బహుశా దేవుని వాగ్దానములపై విశ్వాసం ఉంచడం మాత్రమే కాదు గాని దేవునియందు విశ్వాసము, నమ్మకము లేదా ఆయనపై ఆధారపడడం అనే ఆలోచనలని కూడా ఇస్తుంది.[8]

అబ్రాహాము విశ్వాసానికి దేవుని ప్రత్యుత్తరము ఏమిటంటే దేవుడు **అది అతనికి నీతిగా ఎంచెను**. "విశ్వసించు" అనుదానికి హెబ్రీ పదము חָשַׁב (*chashab*), దీనికి "లెక్కించు" లేదా ఒకరి ఖాతాకు "జమ" చేయు అని అర్థం. ఈ ఆచరణ యొక్క దృష్టాంతము సంఖ్యా. 18:26–30లో కనిపిస్తుంది: ఇశ్రాయేలు ప్రజలు తమ ఉత్పత్తులలో దశమభాగమును లేవీయులకు ఇవ్వవలెను, తద్వారా లేవీయులు వారు తీసుకున్న దశమభాగములో దశమభాగమును యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా చేల్లింపవలెను. అప్పుడు ఆయన లేవీయుల దశమభాగమును వారి సొంత ఉత్పత్తినుండి వచ్చినదిగా "ఎంచుతాడు" (లెక్కిస్తాడు). *chashab*, అను ఈ అంశము, దావీదు పాపమును ఉద్దేశించి ప్రతికూలంగా ఏమని చెప్పాడో అనుదానికి ఒకే విధంగా ఉంది: "యెహోవాచేత నిర్దోషి [*chashab*, 'లెక్కించు' లేదా 'ఎంచుట'] అని యెంచబడినవాడు ధన్యుడు ... !" ఆయ నకు వ్యతిరేకముగా పాపము ఎందుకు లెక్కించబడలేదంటే, అప్పటికే దేవుడు తనను "క్షమించి" మరియు తన "పాపమును" "కప్పెను" (కీర్తనలు 32:1, 2).

అబ్రాహాము యొక్క విశ్వాసము "ఆయనను నీతిగా ఎంచెను (లెక్కించెను)" అను ప్రకటనలో, "నీతి" (צְדָקָה, *ts$^e$daqah*) అంటే అర్థం ఏమిటి? పాత నిబంధన గ్రంథంలో ప్రబలమైన వాడుక ఏమిటంటే, సత్కార్యాలు చేసిన వారికి లేదా నైతికంగా నీతిగా ఉండే వ్యక్తులకు వాడేవారు (ఆది. 30:33; ద్వితీ. 6:24, 25; యెష. 33:5; యెహేజ్కేలు 14:14, 20). ఇది సొదొమ గొమొఱ్ఱా ప్రజలు ఆచరించే చెడు

మరియు దుర్నీతికి విరుద్ధంగా ఉంది. 20:4లో అబీమెలెకు కూడా విరుద్ధంగా చేసెను. ఇశ్రాయేలీయులకు తరువాత ఇవ్వబడిన ధర్మశాస్త్రములో, నీతిమంతులు న్యాయసభ వాదనలలో నిర్దోషులుగా (*ts$^e$daqah*) మరియు దోషిని దోషిగా పరిగణించాలి (ద్వితీ. 25:1).

"నీతిన్యాయములను అనుసరించువాడైతే" "వాడు నీతిపరుడు" అని యెహెజ్కేలు చెప్పెను (యెహెజ్కేలు 18:5). అప్పుడు అతడు నీతిమంతుడు చేయకూడని పాపముల మరియు దుర్గుణాల జాబితాను చేర్చెను (యెహెజ్కేలు 18:6–8). అతను వర్ణననంతా కలిపి ఇలా చెప్పెను, "(ఒక మనిషి) యదార్థపరుడై నా కట్టడలను గైకొనుచు నా విధుల ననుసరించుచుండినయెడల వాడే నిర్దోషియగును, నిజముగా వాడు బ్రతుకును; ఇదే ప్రభువైన యెహోవా వాక్కు" (యెహెజ్కేలు 18:9). అదేవిధంగా 1వ కీర్తన రచయిత నీతిమంతుని గూర్చి వివరిస్తూ, యెహోవా "ధర్మశాస్త్రమును" ధ్యానించుచు దానికి అనుగుణంగా నడిచేవాడు అని చెప్పాడు. అలాంటివాడు "ధన్యుడు"; అతనిని దేవుడు "యెరిగాడు" (יָדַע, *yada'*, "ఆమోదిస్తున్నాడు"[9]); మరియు వాడు పొట్టువలె "నాశనం" అయ్యే దుష్టులకు విరుద్ధంగా నిలుస్తాడు (కీర్తనలు 1:1, 2, 6).

దేవుడు అబ్రాహాము విశ్వాసమును నీతిగా యెంచలేదు, ఎందుకంటే బహుమతికి తన కార్యాలు మరియు ప్రవర్తన యోగ్యమైనదిగా ఉన్నవి. ఆదికాండము 11:26–15:6లోగల కాలనిర్ణయ సంఘటనలలో, ఆయన యొక్క ప్రతిభావితమైన ప్రవర్తన ద్వారా దేవుని ముందు "నీతిమంతుడు"గా చెప్పబడ్డాడన్న దానిని గురించి మనం చూడము. బదులుగా, "నీతి" (దేవునితో సరియైన సంబంధం) అనునది కృపా బహుమానము, అది అబ్రాహాము యొక్క విశ్వాస (నమ్మిక) మూలముగా ఆయనకు అందజేయబడినది. అతను తన మంచి కార్యముల ద్వారా దేవునిని తనకు రుణస్తునిగా పెట్టలేదు లేదా నీతిగా ఉండడం ద్వారా దివ్య గుర్తింపును సంపాదించలేదు (రోమా. 3:21–28; 4:1–8; 5:17).

## నిబంధనకు సిద్ధపాటు (15:7–11)

7మరియు ఆయన–నీవు ఈ దేశమును స్వతంత్రించుకొనునట్లు దాని
నీకిచ్చుటకు కల్దీయుల ఊరను పట్టణములోనుండి నిన్ను ఇవతలకు తీసుకొని
వచ్చిన యెహోవాను నేనే అని చెప్పినప్పుడు. 8అతడు– ప్రభువైన యెహోవా, నేను
దీని స్వతంత్రించుకొందునని నాకెట్లు తెలియుననగా 9ఆయన మూడేండ్ల పెయ్యను
మూడేండ్ల మేకను మూడేండ్ల పొట్టేలును ఒక తెల్లగువ్వను ఒక పావురపు పిల్లను
నా యొద్దకు తెమ్మని అతనితో చెప్పెను. 10అతడు అవన్నియు తీసికొని వాటిని
నడుమకు ఖండించి దేని ఖండమును దాని ఖండమునకు ఎదురుగా నుంచెను;

పక్షులను అతడు ఖండింపలేదు. [11]గద్దలు ఆ కళేబరముల మీద వాలినప్పుడు అబ్రాము వాటిని తోలివేసెను.

దేవుడు అబ్రాహాముతో అద్భుతమైన వాగ్దానములను చేసెను– చాలా అద్భుతమైనవి వాటిని అంగీకరించడానికి తనకు కష్టమైంది. తన వాగ్దానములకు అభయముగా మరియు ఆ వాగ్దనములు చేసినవానితో ఆయన యొక్క నమ్మకమైన సంబంధంగా, బైబిల్ వీరునితో ఒక ఏకైక వేడుకలో నిబంధన చేసెను.

**వచనము 7**. 15:7–11లో పరిచయంగా ఇవ్వబడిన అబ్రాహాము నిబంధన సీనాయి పర్వతముపై అబ్రాహాము సంతానమునకు ఇవ్వబడిన మోషే నిబంధన/పది ఆజ్ఞలను సూచిస్తుంది (నిర్గమ. 20:1, 2). దేవుడు తనను తాను **యెహోవా** అని (יהוה, *YHWH*) కనుపరచుకొంటూ తన సంభాషణను ప్రారంభించెను. దేవుడు తనకు ఎమిచేసేనో అన్నదానితో సంభాషణ కొనసాగింపబడింది. ఆయన కల్దీయుల ఊరను పట్టణములో నుండి తీసుకొనివచ్చి కనాను దేశమును స్వాధీనపరచుకొనుటకు ఇచ్చెను (11:31; అపొ. 7:2–4 చూడుము).

**వచనము 8**. ఈ సందర్భంలో, దేవునికి అబ్రాహాము యొక్క ప్రత్యుత్తరం ఒక విజ్ఞాప్తిగా ఉంది. అతను చెప్పెను, **ప్రభువైన యెహోవా, నేను దీని స్వతంత్రించుకొనెదనని నాకెట్లు తెలియును?** తను ఒక రోజు ఆ దేశమును సొంతం చేసుకొనునట్లు అతనిని ఒప్పించేందుకు ఒక స్పష్టమైన సాక్షం కావాలి (15:12–16).

**వచనము 9**. దేవుడు పితరునితో బలి కోసం కొన్ని జంతువులను మరియు పక్షులను సిద్ధపరచమని చెప్పెను. ఈ జీవుల రకాలే తరువాత మోషే ధర్మశాస్త్ర ప్రకారముగా ఇశ్రాయేలీయులు సమర్పణగా అర్పించుటకు నిర్ణయించబడ్డాయి. దేవుడు అబ్రాహాముతో పెయ్యను, మేకను, పొట్టేలును ఒక తెల్లగువ్వను మరియు ఒక పావురపు పిల్లను నా యొద్దకు తెమ్మని చెప్పెను. జంతువుల విషయంలో మాత్రం, అవి ప్రతిఒక్కటీ మూడేండ్ల వయస్సు కలిగియుండాలి, ఇది "ఉత్తమమైన వయస్సును సూచిస్తుంది."[10] ఒక సంపన్న వ్యక్తిగా, పితరుడు ఆ బలులను సులభంగా నిర్వహించగలడు.

**వచనము 10**. అబ్రాహాము జంతువులను నడుమకు ఖండించి **రెండుగా** చేసి దేవునికి అర్పించెను కాని **పక్షులను** మాత్రం ఖండించలేదు. "నిబంధన చేసికొనుట" అను హెబ్రీ వ్యక్తీకరణకు అక్షరార్థంగా "నిబంధనను కోయటం [כָּרַת, *karath*]" అని అర్థం (15:18). అటువంటి వివరణకు కారణం ఏమిటంటే బలులు అర్పించేటప్పుడు జంతువుల గొంతులను కోయుటచేత మరియు కొన్ని నిబంధన వేడుకలలో రెండుగా ఖండించబడేవి.

బైబిల్లో వేరే చోట "నిబంధనను కోయటం"ను గూర్చిన ఒకేఒక్క ఉదాహరణ

యిర్మీయా 34:18, 19లో ఉన్నది, అది క్రీ.పూ 588–586లో బబులోను సైన్యం యెరూషలేమును ముట్టడివేసిన కాలంలో జరిగిన సంఘటనలను గురించి వివరిస్తుంది. నగరంలో పరిస్థితి తెగించింది, మరియు నగరం యొక్క రక్షణ కొరకు బానిసల యజమానులకు బానిసలు అవసరమయ్యారు. అందువలన, వారు మగ మరియు ఆడ హెబ్రీ బానిసలను విడుదల చేయడానికి అంగీకరించారు. ఒక దూడను రెండుగా కోసి మరియు ముక్కల మధ్యగా పోయే ఒక ఆచారాన్ని పాటిస్తూ వారు గంభీరమైన ఒక నిబంధనను చేసుకునేవారు. ఈ వేడుకలో, నగరం యొక్క నాయకులు, యూదా మరియు యెరూషలేము యొక్క అధికారులు, న్యాయసభ అధికారులు, యాజకులు మరియు ప్రజలు పాల్గొన్నారు. మృతజంతువు యొక్క తెగత్రెంచబడిన ముక్కల మధ్యగుండా పోతూ వారు తమ బానిసలను స్వతంత్రులను చేయాలనే తమ ప్రతిజ్ఞను పాటించనందున వారు తమపైకి శాపాలను వేడుకొంటున్నారు. ఒకవేళ వారు నిబంధనను ఉల్లంఘించినవారైతే, వధకుతేబడిన జంతువు యొక్క భీకరమైన చిత్రపటం వలె మరణపు ముప్పు వారిపై పొంచియుంది. సారాంశంగా వారు "ఒకవేళ మేము చేసుకున్న ఒప్పందం నెరవేర్చకపోతే, ఈ జంతువువలె మాకును జరుగును గాక" అని చెబుతారు.

ఫరో హోఫ్రా ఫలించలేని ప్రయత్నము చేసి ఇబ్బందులతో చుట్టుముట్టబడిన నగరమును రక్షించుటకు తన సైన్యమును యూదాలోకి తీసుకొనివచ్చినప్పుడు, బబులోనీయులు బయటకు వెళ్లి ఐగుప్తీయులకు వ్యతిరేకంగా పోరాడుటకు యెరూషలేమును తాత్కాలికంగా ముట్టడి చేసారు. అది జరిగినప్పుడు, ప్రతి యూదా బానిసల యజమాని తమ తమ బానిస(లను) తిరిగి తీసుకొని, దేవుని ముందు తీసుకొనిన ఒడంబడికకు ప్రమాణ స్వీకారం చేసెను; అందువలన, దేవుడు వారికి విడుదల కావలెనని ప్రకటించెను, అది "ఖడ్గ, క్షామ, సంకటముల పాలగుటకైన విడుదలయే" (యిర్మీయా 34:15–17). "వారి శత్రువుల చేతికిని వారి ప్రాణము తీయజూచువారి చేతికిని వారి నప్పగించుచున్నాను" అని ఆయన వాగ్దానం చేసెను (యిర్మీయా 34:20). ఒకవేళ దేవుని ప్రజల యొక్క నాయకులు యెహోవా నామమున ఒడంబడిక చేసికొనిన తరువాత కూడా క్రూర హృదయం కలిగి వారి ప్రజలైనటువంటి హెబ్రీ మగ మరియు ఆడ బానిసలపట్ల విచక్షణాజ్ఞానం లేకుండా ప్రవర్తిస్తే, వారు తమ పాపముల నిమిత్తం ఎప్పటికీ ప్రాయశ్చిత్తం పొందుతారనే నిరీక్షణ లేదు. ఈ కారణాన, దేవుడు అయిష్టంగానే దేశమును ఖడ్గము చేత, క్షామము చేత మరియు సంకటముల చేత నాశనపరచబడడానికి అనుమతించాడు. ప్రాణాలతో చెరలోనికి తీసుకొనిపోబడినవారు, కల్మషముతోకూడిన ప్రతి దుర్మార్గాన్ని మరియు విగ్రహారాధనకు పాల్పడడం లాంటివి ఇక ఎన్నడు చెయ్యకూడదనే పాఠమును నేర్చుకోవాలి.

బైబిల్ వెలుపల, పశ్చిమ ఆసియా ఒప్పందాలలో "నిబంధనను కోయటం"

అను సారూప్య ఉదాహరణలు కనిపిస్తాయి. ఒక ఉదాహరణలో, క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దం నుండి ఒక గొర్రె ఒప్పందమును మంజూరు చేయుటకు తీసుకొనిరాబడింది మరియు దాని తల నరికివేయబడింది. ఆ ఒప్పందం ఇలా చదువబడింది: "ఈ తల గొర్రె తల కాదు, ఇది Mati'ilu తల, ఇది తన కుమారుల తల, తన అధికారుల మరియు తన దేశ ప్రజల తల. ఒకవేళ Mati'ilu ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా పాపంచేస్తే, Mati'ilu తల మరియు తన కుమారుల తల నరికివేయబడును".[11] ఒప్పందం ఉల్లంఘించబడితే ఏమౌతుందో ఇదే కాలంలో ఉన్నటువంటి ఇంకో వ్యాఖ్యానం తెలియజేస్తుంది. ఇలా చెప్తుంది, "ఈ దూడను నరుకుచుండగా, Matti'el మరియు అతని ప్రముఖులు కూడా కత్తిరించబడాలి."[12]

**వచనము 11. అబ్రాహాము** జంతువులను మరియు పక్షులను సంహరించడం అనునది గద్దలు వచ్చి వాలినప్పుడు అను ప్రకటనతో ముగియబడినది. **ఈ గద్దలు కళేబరములపై వాలి తినుటకు క్రిందకు దిగినవి, కాని అబ్రాము వాటిని తోలివేసెను.** పాత నిబంధన గ్రంథములో మరోచోట అశుద్ధమైన పక్షులు విదేశాలను సూచిస్తుంది (యెహెజ్కేలు 17:3, 7; జెకర్యా 5:9; లేవీకాండము 11:13–19; ద్వితీ. 14: 12–19). అందువలన, ఇక్కడ చెప్పబడిన బలిజంతువులు ఇశ్రాయేలు జనాంగమును సూచిస్తుందని మరియు అబ్రాహాము తన భవిష్యత్తు వారసులను అన్యదేశాలనుండి రక్షించుటను సూచిస్తుందని కొందరి అభిప్రాయం. బహుశా ఈ అన్వయము అబ్రాహాము యొక్క ప్రేరణలోకి మరియు ఆయన కార్యములలోకి చదువుతుంది. మరి ఎక్కువగా, ఒక మృత జంతువు నేలమీద పడి అలాగే ఉన్నప్పుడు ప్రకృతిలో ఏమి సంభవిస్తుందో అన్నదానిని గురించి ఇది ఒక పరిశీలన మాత్రమే. గద్దలు సహజముగా ఆకర్షితమౌతాయి, మరియు యెహోవా ఆజ్ఞకు స్పందనగా పవిత్రమైన కార్యములో ఉపయోగించబడే బలి పశువులను వేట పక్షుల నుండి రక్షించుటకు ఆరాధికుడు ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాడు.

## నిబంధనకు ప్రవచనం (15:12–16)

**12ప్రొద్దుగ్రుంక బోయినప్పుడు అబ్రామునకు గాఢనిద్ర పట్టెను. భయంకరమైన కటికచీకటి అతని కమ్మగా 13ఆయన– నీ సంతతివారు తమది కాని పరదేశమందు నివసించి ఆ దేశపువారికి దాసులుగా నుందురు. 14వారు నాలుగువందల యేండ్లు వీరిని శ్రమ పెట్టుదురు; వీరు ఎవరికి దాసులవుదురో ఆ జనమునకు నేనే తీర్పు తీర్చుదును. తరువాత వారు మిక్కిలి ఆస్తితో బయలుదేరి వచ్చెదరు. 15నీవు క్షేమముగా నీ పితరులయొద్దకు పోయెదవు; మంచి వృద్ధాప్యమందు పాతిపెట్టబడుదువు. 16అమోరీయుల అక్రమము ఇంకను సంపూర్ణము కాలేదు గనుక నీ నాలుగవ తరమువారు ఇక్కడికి మరల వచ్చెదరని నిశ్చయముగా తెలిసికొనుమని**

అబ్రాముతో చెప్పెను.

**వచనము 12**. **ప్రొద్దుగ్రుంక బోయినప్పుడు అబ్రామునకు గాఢనిద్ర** [תַּרְדֵּמָה, *thardemah*] పట్టెను. ఈ నిద్ర, ఆదికాండము 2:21లో ఆదాము అనుభవించినటువంటి నిద్రే, మరియు ఈ పదము వేరేచోట్ల కలలకు, దర్శనములకు మరియు ప్రకటనపరచుటకు ఉపయోగించెను (యోబు 4:13; 33:15). ఈ ప్రత్యేక సందర్భములో, పితరుని యొక్క గాఢమైన నిద్ర భయమును మరియు **కటిక చీకటిని** తెచ్చెను. బైబిల్ లోని ప్రజలు తరచుగా దేవుని సమక్షంలో విశ్రాంతి కలిగించు భావోద్వేగాన్ని అనుభవించారు. వ్యక్తులకు లేదా వారి సంతతికి రాబోయే కష్టతరమైన దినాలు గురించి సూచించే దుఃఖ ప్రవచనం కలిగినప్పుడు ఇది వాస్తవంగా అక్షర సత్యం.

**వచనములు 13, 14**. దేవుడు అబ్రాహాము యొక్క భావితరం కనాను దేశమును పొందుకుంటారని భరోసా ఇచ్చి తన వాగ్దానమును స్పష్టంచేసెను. అయినను, వారు మొదట తమది కాని దేశములో **పరదేశులుగా** [גֵּר, *ger*, "విదేశీ నివాసిగా"] ఉంటారు. అబ్రాహాము తరువాత కనానులో తన స్థితిని గురించి, అది శారాను పాతిపెట్టుటకు శ్మశాన స్థలం కోసం హెబ్రీ పురుషులతో మాట్లాడినప్పుడు అదే పదమును (*ger*) వాడాడు (23:4). భూమిని ఆక్రమించి వాగ్దాన దేశములో నివసించిన పరదేశులకు (అన్యులకు) ఈ పదము సహజముగా ఉపయోగిస్తారు (లేవీకాండము 16:29; 17:8, 12, 15; 18:26; 19:10, 33, 34). కొంతమంది సందిగ్ధతలు, ఈ రోజుకు కూడా కనాను దేశములో ఉన్న ఇశ్రాయేలీయులు తమ గురించి ఇదే పదమును (*ger*) వాడతారు (లేవీ. 25:23; 1 దిన. 29:15).

అబ్రాహాము యొక్క వారసులు నాలుగు వందల సంవత్సరాలు బానిసలుగా హింసించబడి పరదేశులుగా నివసించు దేశమును అబ్రాహాముకు దేవుడు ఇంకా వెల్లడిపరచలేదు (15:16లోని వ్యాఖ్యానం చూడండి). ఏ విధంగా దేవుడు ఇశ్రాయేలీయులను హింసించిన దేశానికి తీర్పుతీర్చుతాడో బహిర్గతం చేయలేదు (నిర్గమ. 7–11; 14 చూడండి) లేదా చాలా సంపదతో పాటు వారు వెళ్లిపోవుటకు బయలుదేరినప్పుడు వారిని చుట్టుముట్టే పరిస్థితులను గురించి కూడా చెప్పలేదు (నిర్గమ. 12:35, 36 చూడండి). ఇటీవల జరిగిన అనుభవం వలన అయ్యుండవచ్చును, అదేదనగా, ఐగుప్తును హింసించే దేశమని, ఆయన యొక్క వారసులు గొప్ప నిధులతో ఉద్భవించే దేశమని అబ్రాహాము భావించాడు; అయినప్పటికీ, దీని గురించి వాక్యములో ఏమి చెప్పబడలేదు.

**వచనము 15**. భావితరాల వలె కాక, అబ్రాహాము గందరగోళ భవిష్యత్తు నుండి తప్పించబడి, క్షేమముగా **(అతని) పితరులయొద్దకు పోయెదవు**, **మంచి వృద్ధాప్యమందు పాతిపెట్టబడుదువు** అని దేవుడు వెల్లడిపరచాడు. ఫరోతో ఐగుప్తులో అవాంతరపరచే అనుభవాలు ఎదుర్కొనుటకు మరియు తూర్పునుండు

నలుగురు రాజులతో యుద్ధంచేసినదానికి వ్యతిరేకముగా దేవుడు, పితరుల తండ్రి వృద్ధాప్యం వరకు జీవించి ఆపై శాంతియుత మరణమును పొందుతాడని ప్రభువు కనుపరచెను. దీని అర్థం, అతనికి ఇంకా కష్టాలు ఏమి ఉండవని కాదుకాని, అతని జీవితంలో ఉన్న దీవెనలు, కష్టాలను మించినవిగా ఉన్నవి అని అర్థం. నిజానికి, అబ్రాహాము తన ఇహలోక యాత్ర ముగింపుకు వచ్చినప్పుడు, అతడు "నిండు వృద్ధాప్యమందు మరణించెను" (175 సంవత్సరాలు) మరియు "జీవితంతో సంతృప్తి నొందెను" (25:7, 8).

**వచనము 16**. భవిష్తత్తును గూర్చిన అబ్రాహాము యొక్క వ్యక్తిగత ఆందోళనను ముగించిన తరువాత, దేవుడు అబ్రాహాము వారసులతో, నీ **నాలుగవ తరము వారు** కనానుకు మరల వచ్చెదరని చెప్పి వారి గమ్యాల వైపు దృష్టి మళ్ళించెను. కొంతమంది ఈ ప్రకటన, 15:13లో ఇశ్రాయేలీయులు "నాలుగు వందల సంవత్సరాలు" ఐగుప్తులో ఉన్నారని వివరించే దానికి విరుద్ధంగా ఉన్నదని భావిస్తారు. అయినప్పటికీ, హెబ్రీ పదమైన "తరము" דּוֹר (*dor*) అనేది ఒక స్థిర సంఖ్యలో కాకుండా కాలవ్యవధి అని సూచిస్తుంది. ఉదాహరణకు, మోషేకు నలువది ఏండ్లు నిండవచ్చినప్పుడు అతడు ఐగుప్తు నుండి పారిపోయి, సిప్పోరాను కలిసి పెండ్లాడెను (అపొ. 7:23–29); మరియు ఇశ్రాయేలీయుల ఆ "తరమువారందరూ" నశించువరకు అరణ్యములో నలభై సంవత్సరాలు తిరుగులాడజేసెను (*dor*; సంఖ్యా. 32:13)–ఎందుచేతననగా, వారి మొండి అపనమ్మిక మరియు అవిధేయత. మోషే కాలంలో ఒక తరం స్పష్టంగా సుమారు నలభై సంవత్సరాలు ఉండగా, అబ్రాహాము కాలంలో దాదాపుగా నూరు సంవత్సరాలు ఉండవచ్చును, ఎందుకంటే, ఇస్సాకు జన్మించినప్పుడు అతను నూరుయేండ్ల వాడు (17:17; 21:5) మరియు పితరుడు 175 సంవత్సరాలు జీవించెను (25:7).

15:13లో గల "నాలుగు వందల సంవత్సరాలు" అనేది నిర్దిష్టమైనది కాకుండా (అపొ. 7:6 చూడండి) ఒక సంపూర్ణ సంఖ్యా. ఇది నిర్గమ. 12:40, 41లో వున్న కాలక్రమానుసార సూచనలలో విసిదపరచబడింది: "ఇశ్రాయేలీయులు ఐగుప్తులో నివసించిన కాలము నాలుగు వందల ముప్పది సంవత్సరములు. ఆ నాలుగు వందల ముప్పది సంవత్సరములు గడచిన తరువాత జరిగినదేమనగా, ఆ దినమందే యెహోవా సేనలన్నియు ఐగుప్తుదేశములో నుండి బయలుదేరిపోయెను."

15:16లో వున్న చివరి ప్రకటన అబ్రాహాము వారసులకు కనాను దేశము ఇచ్చుటలో జరిగిన ఆలస్యమునకు కారణాలను వివరిస్తుంది: అమోరీయుల అక్రమము ఇంకను సంపూర్ణము కాలేదు. "అమోరీయులు" అను పదము పాత నిబంధన గ్రంథంలో మారుతూ ఉంది; కొన్నిసార్లు, ఆ దేశములో ఉన్న వివిధ సమూహాలలో ఒకదానిని సూచిస్తుంది (15:21; నిర్గమ. 3:8), కాని ఇది

కనానులో ఉన్న ప్రజలందర్నీ కూడా సూచిస్తుంది (15:16; ఆమోసు 2:10).[13] ఇక్కడ పదమునకు తరువాత అర్థం ఉంది, ఎందుకంటే అమోరీయుల అక్రమము "పూర్తయ్యేవరకు" (שָׁלֵם, *shalem*) లేదా "పూర్తి కొలత" వరకు కనాను ఆక్రమణ ప్రారంభం కాదు. వారి నైతికత అవినీతిగా మారి, అనైతిక ప్రవర్తనను దేవుడు ఇంకా తట్టుకోనంత వరకు దేవుడు అమోరీయుల (కనానీయుల) పట్ల దీర్ఘశాంతము కలవాడని ఇది మనకు సూచిస్తుంది.[14] కనాను జయించడం మరియు స్థిరపడడం అనేవి దేవుని సార్వభౌమా న్యాయంపై ఆధారపడి ఉంది (లేవీ. 18:24, 25; ద్వితీ. 9:5) గాని కొన్నిసార్లు సూచించిన విధంగా ఇశ్రాయేలీయుల దూకుడు స్వభావంపై కాదు.

అనేక పురావస్తు కళాఖండాలు మరియు లెబానోను సిరియన్ తీరం ఉత్తరాన రాస్ శర్మలో ఉన్న అమోరీయుల (పాశ్చాత్యులు) పురాతన ఉగారిటిక్ సాహిత్యాలు కనానీయుల యొక్క దుర్మార్గం ఎంత లోతుగా ఉందో తెలియజేస్తుంది. వారి ఆరాధన బహుదేవతారాధన, దానిలో చిన్న పిల్లల్ని బలిగా అర్పించడం, మతారాధన వేశ్యలైన పురుషులు మరియు స్త్రీలు వారి పుణ్యక్షేత్రాలలో పనిచేసేవారు మరియు రకరకాల భవిష్యవాణి మరియు మంత్రవిద్యలు ఇమిడియున్నవి. ఈ కార్యాలు మోషే ధర్మశాస్త్రంలో నిషేదించబడ్డాయి (లేవీ. 18:21–25; ద్వితీ. 18:9–12).

అయినప్పటికీ, ఉత్తరరాజ్యం, ఇశ్రాయేలులోనున్న రాజులందరూ మరియు దక్షిణ రాజ్యం యూదాలోనున్న చాలా మంది రాజులు, అన్యమతారాధనను మరియు నైతిక హీనమైన పద్ధతులను ప్రేరేపించారు (1 రాజులు 14:21–24; 21:24–26). దేవుని ప్రజలు వారి భూమిని కోల్పోయి చరలోనికి తీసుకొనిపోబడటానికి ఇది ప్రధానమైన కారణం. దేవుడు వారికి అమోరీయులు లాగా విగ్రహారాధన నుండి, ఆచారసంబంధమైన హత్యల నుండి మరియు ప్రతివిధమైన దుర్మార్గం నుండి మళ్లుటకు వందల సంవత్సరాలు ఇచ్చెను; కాని వారు మళ్లుటకు నిరాకరించినప్పుడు – మునుపటి కనాను నివాసుల వలె వారు కనాను దేశమును కోల్పోయిరి (ద్వితీ. 29:22–28; 2 రాజులు 21:1–11; యెహెజ్కేలు 16:35–52; దాని. 9:1–14).

## నిబంధన యొక్క ముగింపు (15:17–21)

**17మరియు ప్రొద్దు గ్రుంకి కటిక చీకటి పడినప్పుడు రాజుచున్నపొయ్యియు
అగ్నిజ్వాలయును కనబడి ఆ ఖండముల మధ్య నడిచిపోయెను. 18ఆ దినమందే
యెహోవా– ఐగుప్తు నది మొదలుకొని గొప్ప నదియైన యూఫ్రటీసు నదివరకు ఈ
దేశమును, అనగా 19నీయులను కనిజ్జీయులను కద్మోనీయులను 20హిత్తీయులను
పెరిజ్జీయులను రెఫాయీయులను 21అమోరీయులను కనానీయులను**

**గిర్గాషీయులను యెబూసీయులను నీ సంతానమున కిచ్చియున్నానని అబ్రాముతో నిబంధన చేసెను.**

**వచనము 17. ప్రొద్దు గ్రుంకిన** తరువాత దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధన అనే ప్రభావితమైన సన్నివేశమునకు చీకటి ఒక వేదికను ఏర్పాటు చేసినది: అబ్రాహాముకు **రాజుచున్నపొయ్యియు అగ్నిజ్వాలయును కనబడి భూమి మీద పడివున్న ఆ జంతువుల ఖండముల మధ్య నడిచిపోయెను**. హెబ్రీ భాషలో "పొయ్యి" (תַּנּוּר, *thannur*) అను పదము రెండు లేదా మూడు వ్యాసరేఖలతో ఉన్న మట్టితో తయారు చేయబడిన ఒక గోపుర సిలిండర్ ను సూచిస్తుంది పొగ మరియు అగ్ని దేవుని ఉనికికి సాదృశ్యం గనుక (నిర్గమ. 3:2; 14:24; 19:18; 20:18; 24:17; కీర్తనలు 18:8), అలంకారంగా మాట్లాడితే, దేవుడే జంతు మాంసం యొక్క వరుసల మధ్యగుండా నడిచాడు.

**వచనము 18**. అలా చేయడం ద్వారా, **దేవుడు ఏకపక్ష నిబంధనను అబ్రాముతో** చేసెను (లేదా "కోసెను," *karath*). దానిని ఒక ద్వైపాక్షిక నిబంధనను చేయడానికి, అబ్రాహాము లేదా అతనికి ప్రతినిధి ఎవరైనా సరే నిబంధనను చేయడానికి జంతు కళేబరములగుండా పోవాలి. బదులుగా, దేవుడే తన నిబంధనను నేరవేర్చుతానని గంభీరమైన విధంగా హామీ ఇచ్చెను.

15:9, 10 మరియు యిర్మీయా 34:18, 19 భావించిన విధంగా దేవుడే ఆ శాపమును తనపై తీసుకున్నాడా? "ఈ నిబంధనను నేను పాటించకపోతే ఈ జంతువుల వలె నాకు కూడా జరుగును గాక" అని ఒకవేళ అతను రూఢీపరిస్తే, అప్పుడు అది రూపాలంకార అర్థములో నిజముగా ఆయన మరణించడు గనుక దేవుడు మరణ శిక్షను ఆయనపై పిలుచుకున్నాడు ఏదిఏమైనప్పటికీ, దేవుడు ఏమి మాట్లాడినప్పటికీ, అబ్రాహాము ఈ దర్శనంలో ఒక ప్రభావితమైన దృశ్యాన్ని చూశాడు.

అబ్రాహాము వారసులు దాదాపు నాలుగు వందల సంవత్సరాల వరకు ఆ దేశమును పొందనప్పటికీ, **నేను ఈ దేశమును (వారికి) ఇచ్చియున్నాను** అని ప్రభువు చెప్పెను. ఈ క్రియ "ఇవ్వు" (נָתַן, *nathan*) అనే పరిపూర్ణ రూపంలో కనిపిస్తుంది, మరియు ఇది భూతకాలంలో జరిగిపోయిన కార్యమును సూచిస్తుంది అనే నిజాన్ని అత్యంత ఆధునిక అనువాదాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. వారు తప్పుగా అస్పష్టతతో "నేను ఈ భూమిని ఇచ్చెదను" అని అనువదిస్తారు. "నేను ఇచ్చియున్నాను" అని NASB దీనిని సరిగా అనువదిస్తుంది. ఇక్కడ ఇయ్యబడిన క్రియ "భవిష్య పరిపూర్ణం," అది "సుదూర భవిష్యత్తులో జరగబోయే ఒక సంఘటన ఇప్పటికే సంభవించింది" అనుదానిని సూచిస్తుంది.[15] అటువంటి సందర్భంలో జరిగిన కార్యము ముందుగానే జరిగిపోయింది అనే భావమునిచ్చు విధముగా మాట్లాడుటకు—దేవుడు వాగ్దానము చేసినట్లుగా – ఖచ్చితముగా

జరుగుతుంది.

చివరి భాగమైనటువంటి యెహోవా ప్రసంగం భూ మంజూరు పరిధి పై దృష్టి ఉంచి, నైరుతి సరిహద్దు నుండి ఐగుప్తు నది వరకు విస్తరిస్తుంది అను దానిని వివరిస్తుంది. "ఐగుప్తు నది [נָהָר, *nahar*]" అను వ్యక్తీకరణ పాత నిబంధన గ్రంథంలో ఒకే ఒక్క సారి సంభవించింది, మరియు నైలు నదికి (లేదా יְאֹר, *y*$^{e}$*'or*) ఉపయోగించబడింది ఈ పదము కాదు. ఇది బహుశా ఈశాన్య సీనాయిన ఉన్న 'వాడి–ఎల్–అరిష్' అను దానిని సుచిస్తుంది, ఇది యాభైమైళ్లు నైరుతి దిక్కున దక్షణ ఇశ్రాయేలులోని గాజాలో ఉంది. R. K. Harrison ప్రకారం, ఇది మరింత ఖచ్చితంగా ఐగుప్తు "టొరెంట్– వాడి"ని సూచిస్తుంది. [16] ఇది ఎక్కువ శాతం పొడి నది,[17] కాని ఉత్తర కేంద్ర సీనాయి పర్వతంలో వర్షం పడి, ఆ నీరు మధ్యధరా సముద్రంలోకి పారుతుంటే, ఉగ్రం టొరెంట్ అవుతుంది.

మొదటిసారి, దేవుడు అబ్రాహాము యొక్క వారసులు ఐగుప్తు నది మొదలుకొని ఈశాన్యంలో ఉన్న గొప్ప నదియైన యూఫ్రటీసు వరకు ఈ దేశమును స్వాధీనపరచుకుంటారు అని వాగ్దానం చేసాడు (ద్వితీ. 1:7; యెహో. 1:4). అయినప్పటికీ, వందల సంవత్సరాల తరువాత, దావీదు మరియు సొలొమోను కాలంలో ఇశ్రాయేలీయులు ఈ దేశమును రాజకీయకంగా మరియు ఆర్థికంగా నియంత్రణ చేసారు (2 సమూ. 8:3–15; 1 రాజులు 4:21, 24). అప్పుడు కూడా, వారిం ప్రభుత్వం కొన్ని దశాబ్దాల వరకు మాత్రమే కొనసాగింది ఎందుకంటే స్థానిక ప్రజలు తిరుగుబాటు చెయ్యడం ప్రారంభించి ఇశ్రాయేలీయుల కాడిని ఎత్తి విసిరేసారు. సొలొమోను మరణముతో, రాజ్యం విడిపోయింది; మరియు తరువాత పౌర యుద్ధం ద్వారా బలహీనమైంది. అందువలన, అబ్రాహాముకు వాగ్దానం చేయబడిన దేశముపై ఇశ్రాయేలీయులు నియంత్రణను కోల్పోయారు.

**వచనము 19**. నిబంధన దర్శనంతో పాటు, ప్రస్తుతం నివసించుచున్న దేశాల పేర్లను మరియు తరువాత అబ్రాహాము సంతానమునకు ఆ దేశమును విడుదల చేస్తానని దేవుడు అబ్రాహామునకు చెప్పెను. 19వ వచనం నుండి ప్రారంభించబడిన ఈ జాబితా పరిపూర్ణంకు చిహ్నం కావచ్చును. ఆ పేర్లు కనాను నివాసులందర్ని సూచిస్తుంది. పాత నిబంధన గ్రంథలో తరువాత కనుగొనబడిన ఇరవై–ఏడు ఇలాంటి జాబితాలలో, నిర్దిష్టతపై ఆధారపడి, ప్రజల సమూహాల సంఖ్య రెండు నుండి పండ్రెండు వరకు మారుతుంది.[18] మరింత సాధారణ జాబితాలో ఆరు దేశాలు ఇమిడియున్నవి (నిర్గమ. 3:8, 17; 23:23; 33:2; 34:11; ద్వితీ. 20:17; యెహో. 9:1) లేదా ఏడు (ద్వితీ. 7:1; యెహో. 3:10; 24:11; అపొ. 13:19 చూడండి). వారందరిని కనాను దేశము నుండి తొలగిస్తానని దేవుడు చెప్పాడు. ఆదికాండము 15వ అధ్యాయము మాత్రమే పది పేర్లను కలిగియుంది, మరియు అబ్రాహాము కాలంలో దక్షిణ భాగమైన **కనానులో కేనీయులు కనిజ్జీయులు మరియు కద్మోనీయులు** నివసించి ఉంటారు.

ఈ సమూహాలన్ని కూడా యూదా గోత్రముతో కలసిపోయుంటారు; అయినప్పటికీ, బైబిల్ లో కద్మోనీయులను గురించి ఇక్కడ తప్ప ఎక్కడా కూడా ప్రస్తావించబడలేదు. కేనీయులను గురించి తక్కువ సమాచారంతో మూడే మూడు సంక్షిప్త సూచనలు ఉన్నవి. వారు నెగెవులో నివసించారు (సంఖ్యా. 24:21; 1 సమూ. 27:10), వారిలో కొంతమందిని మినహా యించి ఉత్తరాన ఉన్న జెబూలూను గోత్ర ప్రాంతంలోకి తరలివెళ్ళారు (న్యాయాధి. 4:11–17). కాలేబు ద్వారా కనిజ్జీయులు గుర్తింపు పొందారు, ఎందుకంటే కాలేబు యొక్క పూర్వీకులు కనిజ్జీయుల నుండి వచ్చింది (సంఖ్యా. 32:12; యెహో. 14:6, 14). కాలేబు పన్నెండు వేగులవారిలో ఒకడు; యెహోషువాతో పాటు అతను కూడా కనాను దేశమును గురించి మంచి సమాచారమును తీసుకొని వచ్చాడు (సంఖ్యా. 13:30; 14:6–9, 24, 30). దేశమును ఆక్రమించుటలో యెహోషువాతో కలసి అతడు పోరాడెను మరియు న్యాయముర్తులలో ఒకడైన ఒత్నీయేలుతో అతడు సంబంధం కలిగియున్నాడు (న్యాయాధి. 1:11–20).

**వచనములు 20, 21**. కనానులో నివసించేవారిలో **హిత్తీయులు** అనువారు మరో జాబితాలో కనిపిస్తారు. అబ్రాహాము తరువాత స్థిరపడిన హెబ్రోను ప్రాంతంలో వారు నివసించిరి (23:1–20 చూడుము). కనానీయుల జాబితాలో క్రమంగా కనిపించే వారి పేరు పెరిజ్జీయులు. ఈ తెగవారు పర్వత దేశ కేంద్రంలో నివసించారు (యెహోషువా 11:3), మరియు ఎఫ్రాయిము మనషె పురుషుల ద్వారా నెట్టివేయబడ్డారు (యెహోషువా 17:15–18). రెఫాయీయులు దక్షిణ సిరియా మరియు దక్షిణ యెరూషలేముకు చెల్లాచేదురయ్యారు, కాని గలిలయ సముద్రానికి తూర్పున భాషానులో ఎక్కువ మంది నివసించారు (14:5 చూడండి). ఇక్కడ ఇతరులు అమోరీయులు కనానీయులు గిర్గాషీయులు మరియు యెబూసీయులు (10:15, 16పై వ్యాకరణం చూడండి).

## అన్వయము

### రక్షణ మరియు సహాయం (అధ్యాయము 15)

*అతని భయము మరియు వ్యాకులము.* అబ్రాహాము భయపడ్డాడు. బహుశా, ముందుంచబడిన ప్రమాదంను గురించి ఆందోళనచెంది మరియు అతని భద్రత కోసం భయపడ్డాడు. అనుకోని విధంగా తూర్పురాజులైన నలుగురిని జయించి తిరిగి వచ్చాడు (14:16–24), కాని ఒకవేళ వారు ఘనమైన దళాలతో తిరిగివస్తే? మరింత ఎక్కువగా, ఈ సమయంలో, తను ఎనబై[19] సంవత్సరాలలో ఉన్నాడని మరియు సంతానం లేదని గ్రహించడం ద్వారా ఆందోళన చెందాడు.

ప్రజలు కొన్ని దుష్టశక్తులపై విడుదల లేదా జయంపొందిన తరువాత

అనుభవించే ఒకవిధమైన నిరుత్సాహము మరియు భయమును సూచిస్తుంది. ఉదాహరణలను చూడవచ్చు (1) దైవజనుడైన మోషే, సముద్రంలో ఫరో సైన్యము నుండి విమోచించిన యెహోవా మరియు అరణ్యములో ఆయన ఇశ్రాయేలీయులకు ఆహారమును సిద్ధపరచెను (నిర్గమ. 17:4); (2) దేవునికి ఇష్టానుసారుడైన దావీదు, సౌలు జీవితమును తప్పించుట ద్వారా తన నీతిని మరియు కరుణను కనుపరచెను (1 సమూ. 27:1); మరియు (3) దేవుని ప్రవక్తయైన ఏలియా, బయలు మరియు అషేరా ప్రవక్తలపైన యెహోవా విజయం తరువాత (1 రాజులు 19:1–14).

విశ్వాస ప్రజలు కూడా భావాలతో కూడిన ప్రజలు మరియు ఆ భావాలను ఉపేక్షించకూడదు, నిర్లక్ష్యపరచ కూడదు లేదా నిరాకరించకూడదు. అయితే, అతి భావోద్వేగాల వలన, కొన్నిసార్లు మనల్ని తీవ్రంగా మరోవైపు మళ్ళించి క్రైస్తవ్యం అనేది జ్ఞానము మరియు చిత్తముతో కూడిన విషయం అని వీక్షించే విధంగా చేస్తుంది; మనం అన్ని భావోద్వేగాలను గుర్తించాలి. ప్రజలు సందేహాలను, భయమును లేదా నిరుత్సాహాన్ని అనుభవించినప్పుడు ఈ వైఖరి ప్రజలకు అపరాధ భావమునకు లేదా అభద్రత ఆలోచనకు దారితీస్తుంది; కాని దేవుడు ప్రేమగల పరలోకపు తండ్రి మరియు మనము ఆయనతో కూడా మన బరువులను, చింతలను పంచుకుని ఆయనతో మంచి సంబధం కలిగియుండాలని ఆశపడుతున్నాడు. వారు వారి విశ్వాసంతో పోరాడుతూ మరియు మానసికంగా బాధపడుతూ దేవుని ఎదుట సంతోషంగా ఉన్నట్లు ఆయన ప్రజలు నటించడం ఆయనకు అక్కరలేదు. ప్రతికూలంగా, ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మన చింత యావత్తు ఆయన మీద వేయమని దేవుడు కోరుతున్నాడు (1 పేతురు 5:7).

*దేవుని నుండి అతని ఆదరణ*. అబ్రాహాము సందేహాలను మరియు భయమును అనుభవిస్తున్నాడని ప్రభువుకు తెలుసు. ఆయన ఆరోపణతో అతనిని చేరలేదు గాని తన భయమును పోగొట్టే ఒక దర్శనంతో అతనిని చేరెను. ఆదికాండము 15 "యెహోవా వాక్యము అబ్రామునకు దర్శనమందు వచ్చి– 'అబ్రామా, భయపడకుము'" అని పేర్కొంటూ ప్రారంభమౌతుంది (15:1a, b). "భయపడకుము" అను ఈ ప్రోత్సాహకరమైన మాటలు బైబిల్ లో మొదటిసారిగా కనిపిస్తుంది. అనేక సందర్భాలలో ఆ మాటలను దేవుడు పునరావృతం చేసెను: గెరారు కాపరులతో జగడమాడిన తరువాత ఇస్సాకుతో (26:24); ఐగుప్తు వెళ్లుటను బట్టి మాట్లాడుతూ యాకోబుతో (46:3); ఐగుప్తును విడిచి అరణ్యములో ఉన్నపుడు అనేకసార్లు ఇశ్రాయేలీయులతో ఆ మాటలను పునరావృతం చేసెను (నిర్గమ. 14:13; 20:20; సంఖ్యా. 14:9; ద్వితీ. 1:21). ప్రతి పరిస్థితిలో, దేవుడు తనను "నేను" అను మాటతో కనుపరచుకున్నాడు లేదా మోషే ఆయనను "దేవుడు" అనియు లేదా "యెహోవా" అనియు మరియు ఆయన

చేసినదానిని లేదా చేయబోయేదానిని బట్టి ఆయనను సంబోధించెను.

క్రొత్త నిబంధన గ్రంథంలో అనేకసార్లు యేసు తానే లేదా దేవదూతలు "భయపడకుము" అను వ్యక్తీకరణను ఉపయోగించారు. ఈ పదాలు, దేవుని ప్రజలతో ఆయన యొక్క ఉనికిని మరియు తన ప్రజలను దీవించాలనే ఆయన కోరికను రూఢీపరుస్తుంది. ఈ ఆదరణ ప్రకటన జెకర్యాతో, యోసేపుతో, మరియతో, శిష్యులతో, పౌలుతో మరియు యోహానుతో చేయబ డింది.[20] దేవుడు అబ్రాహాముతో "భయపడకుము" అని చెప్పినప్పుడు, అబ్రాహాము యొక్క అత్యవసరం అదనపు వాగ్దానాలు కాదు గాని యెహోవా అతనితో ఉన్నాడని, నిరంతరం ఆయన జీవితంలో పనిచేస్తున్నాడు అనే వాస్తవానికి భరోసాకోసమని అతనికి తెలుసు.

దేవుడు "నేను నీకు కేడెము [מָגֵן, *magen*]" అనిచెప్పి కొనసాగించెను (15:1c). దీని ద్వారా అబ్రాహాము ప్రమాదంలో ఉన్నప్పుడు ఆయన అబ్రాహాముకు రక్షణ కేడెము అని అర్థం. క్రొత్త నిబంధన గ్రంథంలో, పౌలు క్రైస్తవులను "విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములన్నిటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు" అని చెప్పెను (ఎఫెసీ. 6:16).

అటువంటి సలహా కొంతమంది సద్భావం కలిగిన క్రైస్తవులకు విరుద్ధంగా ఉంది. దేవునిలో మరియు క్రీస్తులో విశ్వాసం చాలా బలహీనమైనది కాబట్టి మనం దానికి కలుగు ప్రతి విధమైన ఎదురింపును లేదా ముప్పును నివారించాలని మరియు అన్ని సమయముల యందును దానిని రక్షించాలని వారనుకుంటారు. అలంకారంగా మాట్లాడుతూ, విశ్వాసమును ఎవరు కూడ లాగుకొనకుండా, వారు మన వస్త్రముల (కవచం) క్రింద మన విశ్వాసమును (కేడెము) దాచిపెట్టునట్లు చేస్తారు. పౌలు దీనికి వ్యతిరేకముగా మాట్లాడుతూ, "మీరు విశ్వాసమును (మీ కేడెమును) రక్షించనవసరం లేదు అని చెప్పుతున్నాడు. దానిని మీ ముందు ఉంచి పాటిస్తూ ఉంటే అది మిమ్మల్ని కాపాడుతుంది!"

తరువాత, దేవుడు గొప్ప "బహుమతి" ద్వారా ఆదరణ కలిగించాడు (15:1d). ఈ సందర్భంలో, పితరుడు ఆ వాగ్దానముతో సంతృప్తి చెందలేదు. చాల సంవత్సరాల క్రిందట ఊరు అనే గ్రామమును విడిచిపెట్టిన దగ్గరనుండి దేవుడు తనకు చేసిన ప్రతిదీ అతను మెచ్చుకోలేదని కాదు దీని అర్థం. నిస్సందేహంగా, అబ్రాహాముకు దేవుడిచ్చిన గొప్ప సంపద, గొర్రెల మందలు, శత్రువుల నుండి రక్షణ మరియు వాగ్దాన దేశమైన కనానును బట్టి కృతజ్ఞుడై ఉన్నాడు; కాని, ఈ దీవెనలకు వారసుడు లేడు. ఈ లోతైన ఆందోళనే, అబ్రాహాము మనస్సులో ఉన్నదానిని బయలుపరచింది మరియు దేవునితో నిజాయితీగా ఉండడానికి కారణం అయ్యింది.

*దేవుని వాగ్దానముతో తన నిరాశ.* ముఖ్యంగా, అబ్రాహాము తనకు సొంత

వారసుడు లేనందువల్ల నిరాశచెందాడు. ప్రాచీన కాలంలో, ఒక జంట పెండ్లి చేసుకున్నప్పుడు దేవుడు వారికి పిల్లలను ఇవ్వాలని ప్రథమంగా కోరుకొనేవారు. ఆ వివాహిత జంటకు బిడ్డలు కలగడం అసాధ్యం అయితే, వారి గోడ్రాలితనం వారిపై ఒక శాపంగా పరిగణించబడుతుంది (25:21; 30:1, 2; 1 సమూ. 1:1, 2, 7, 19).

దేవుడు పదే పదే అబ్రాహాము ఒకరోజు గొప్ప జనముగా అవుతాడని వాగ్దానం చేసినప్పటికీ, అతడు ఎనభైల్లో ఉన్నాడు మరియు శారా – డెబ్బైల్లో – ఇంకా గోడ్రాలుగానే ఉంది (12:4; 16:3; 17:17 చూడండి). సంతానం లేకపోవడం అబ్రాహాము యొక్క గుండెల్లో గొప్ప శోకంగా ఉంది. సంవత్సరాలు తనకు మరియు తన భార్యకు వేగంగా గడుస్తున్నందు వలన, దేవుడు ఏవిధంగా తన వాగ్దానమును నేరవేర్చుతాడో అబ్రాహాము ఊహించలేదు. పితరుడు చాలా సంవత్సరాలు నిరీక్షణతో వేచియున్నాడు కనుక నిరాశ అతని జీవితమును నింపేసింది; మరియు వ్యాకులము దానిని అనుసరించింది. ఆయనకు, దేవుడు తనకు సంతానం ఇచ్చుటకు ఏమి చేయనివాడిగా కనిపించాడు; అందుకని, అబ్రాహాము తను సంతానం లేనివాడుగా ఉన్నాడు గనుక దమస్కు ఎలీయెజెరుని తన వారసుడుగా చేసుకున్నాను అని దేవునితో ఫిర్యాదు చేసెను (15:2, 3).

దేవుడు తన వాగ్దానమును విశేషపరచడం ద్వారా అబ్రాహామును ప్రోత్సాహపరచెను. మరలా దేవుని వాక్యము అబ్రాహాము వద్దకు వచ్చినప్పుడు, ఎలీయెజెరు నీకు వారసుడు కాడని చెప్పెను. నీ గర్భవాస మున పుట్టబోవుచున్న కుమారుని యొక్క సంతానం అబ్రాహాముకు వాగ్దానం చెయ్యబడిన ఆ దీవెనలకు వారసులౌతారని చెప్పెను (15:4). ప్రభువు ఒక ఉదాహరణతో, ఆ వాగ్దానమును కొనసాగించెను: నీవు ఆకాశము వైపు తేరిచూచి నక్షత్రములను నీ చేతనైతే లెక్కించుమని చెప్పెను. "నీ సంతానము ఆలాగావునని" చెప్పి దేవుడు ముగించెను (15:5). విశ్వాసమును గురించి అబ్రాహాము మరియు శారా ఒక క్లిష్టమైన పాఠం నేర్చుకోవాలి–ఒక పాఠం మనందరం నేర్చుకోవాల్సిన అవసరం ఉంది: దేవుని చిత్తం ఆయన సొంత విధంగా మరియు ఆయన సమయంలో నేరవేర్చబడుతుంది. దేవుని ప్రజలు ఎల్లప్పుడు నీతిమంతుల కొరకు దీవెనలు మరియు దుర్నీతిపరులకు తీర్పు ఆలస్యం కావడం వలన పెనుగులాడారు.

కీర్తనాకారుడు, దేవునిని ఆలస్యం కావద్దు కాని "నిద్ర" నుండి "మేల్కొనుము" మరియు "నిత్యము" మమ్ము "విడనాడకుము" అని బ్రతిమాలుకొనెను (కీర్తనలు 44:23). "చెల్లాచెదురుగా" ఉన్న "ఇశ్రాయేలీయులకు కలుగు బాధను మరియు హింసను" దేవుడు మరచాడు అని అనుకున్నాడు (కీర్తనలు 44:11, 24; 9:19; 102:13). అదే విధముగా, సుమారు నలభై సంవత్సరాల పరిచర్యలో, ఆరు పరితాపాలలో యిర్మీయా ఆయన యొక్క నిరాశను మరియు దిగ్భ్రాంతిని దేవునికి తెలియజేసెను. దుర్నీతిపరుల మీద తీర్పు తీసుకురావడంలో దేవుడు ఎందుకు ఆలస్యం చేసాడో ఆయనకు అర్థం కాలేదు. ప్రవక్త తన పరిచర్యలో నమ్మకంగా

కొనసాగాడు కాని యెరూషలేము ప్రజలు ఆయనను వెక్కిరిస్తూ మరియు ఆయనపై వేళాకోళం చేసారు. అతని సొంత బంధువులతో సహా, తను పెరిగిన పట్టణ ప్రజలు తనను పేర్లు పెట్టి పిలిచారు, అతనిపై పన్నాగాలు వేసారు మరియు తన జీవితం అంతం చెయ్యడానికి చూసారు (యిర్మీయా 11:18–23; 15:10–18; 17:14–18; 18:18–23; 20:7–18).

క్రొత్త నిబంధన గ్రంథంలో, నీతిమంతులను విడిపించుటకు మరియు దుర్నీతిపరులను తీర్పు తీర్చడానికి ప్రభువు తిరిగి వస్తున్నాడు అను ఆలోచనను ఎగతాళి చేసిన వారిని గూర్చి పేతురుకు తెలుసు. వారు దూషణను చేయుటకు గల కారణం, తామసము ఉన్నటువంటి రాకడను గూర్చిన ఆయన "వాగ్దానం" అని చెప్పాడు. అయితే, ఆలస్యానికి గల కారణం, ఎవడును "నశింపవలెనని" యిచ్ఛయింపక "అందరూ మారుమనస్సు పొందవలెనని" ప్రభువు కోరుచున్నాడని అపొస్తలుడు చెప్పెను (2 పేతురు 3:3, 4, 9). బలిపీఠం క్రింద వధింపబడిన ఆత్మలు ఇలా ఏడుస్తున్నారు, "నాథా, సత్యస్వరూపి, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి" (ప్రకటన 6:10).

దేవునికి తరచుగా ఉద్దేశములు ఉన్నవి అవి మానవుల తర్కం గ్రహించలేదు. దేవుని వాగ్దానాలు నెమ్మదిగా ఉన్నవని ఫిర్యాదు చేయడానికి అబ్రాహాము ముందువాడై ఉండవచ్చు కాని ఖచ్చితంగా చివరివాడు మాత్రం కాదు. దేవుడు ఇస్సాకును గర్భంధరించడానికి వారి "శరీరములు మృతతుల్యము" (రోమా. 4:19) అయ్యేవరకు వేచియుంటాడని అతనికి మరియు శారాకి ఆలోచన లేదు. దీనికి గల కారణం, "దేవునికి అసాధ్యమైనది" ఏమి లేదు అని చూపించడానికి (18:14). అలాటి జీవమునిచ్చే శక్తిని ఉపయోగించుట ద్వారా, ఆ మహిమ ఆయనకు చెందునట్లు దేవుడు ఖచ్చితంగా చూస్తాడు. తానే నిజదేవుడని నమ్మి, మరియు ఇష్టపూర్వకముగా ఆయనను సేవించడానికి భవిష్యత్తు తరాల వారికి కారణమును ఇస్తున్నాడు. విశ్వాసకుల తండ్రి, అన్ని యుగాల దేవుని ప్రజలవలె "యెహోవాకొరకు ఎదురు చూడడం" నేర్చుకోవాలి (యెష. 40:31).

*ఆయన విశ్వాస ప్రత్యుత్తరం.* ఆయన ముందు చేసిన విధముగా, దేవుడు మరోసారి ఆయన ఎవరో, మానవజాతిని దీవించడానికి ఏమిచేసాడోనన్న సువార్తను గూర్చి అబ్రాహాముకు బోధించాడు. ఆయన గర్భవాసమునుండి ఒక కొడుకు వస్తాడని మరియు ఆయన సంతానం ఆకాశనక్షత్రముల వలె విస్తారంగా ఉంటారని చెప్పాడు. ఈ శుభవార్తకు ప్రత్యుత్తరంగా, "(అబ్రాహాము) యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" (15:6). ఇది వాస్తవానికి, పితరుని విశ్వాసమునకు ఆరంభం కాదు. మొదట మెసొపొతమియలో అబ్రాహాము దేవుని పిలుపుకు స్పందించింది "విశ్వాసం ద్వారానే" అని హెబ్రీ రచయిత చెప్పాడు, "తాను స్వాస్థ్యంగా పొందనైయున్న ప్రదేశమునకు

బయలువెళ్లినప్పుడు,ఎక్కడికి వెళ్లవలెనో అది ఎరుగక బయలువెళ్ళెను" (హెబ్రీ. 11:8).

విశ్వాసం అనునది ఒక వ్యక్తి దేవునితో నడవడం నేర్చుకొనే కొలది పెరుగుతుంది అని బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువు యొక్క శిష్యులు వారి వృత్తులను విడిచిపెట్టి ఆయనను వెంబడించిన విశ్వాసులు; కాని అప్పుడప్పుడు వారికి "అల్ప విశ్వాసం" కలుగుట ద్వారా ఆయన వారిని గద్దించెను (మత్తయి 6:30; 8:26; 16:8; 17:20). శిష్యులు వారికి అధిక విశ్వాసము అవసరమైనదాని గ్రహించి, "మా విశ్వాసమును వృద్ధిపొందించుమని" ప్రభువుతో చెప్పెను (లూకా 17:5). కొన్ని సమయాలలో, యేసు వేర్వేరు వ్యక్తుల యొక్క "గొప్ప విశ్వాసమును" మెచ్చుకొనెను (మత్తయి 8:10; 15:28). యేసును నమ్మిన కొంతమంది ఇంకను రక్షించబడలేదు ఎందుకంటే వారు ఇంకను పాపానికి బానిసలై ఉన్నారని యోహాను సువార్త ద్వారా తెలుస్తుంది (యోహాను 8:31–44). కొంతమంది యూదా అధికారులు కూడా యేసులో "విశ్వాసముంచారు" కానీ సమాజ మందిరములో నుండి వెలివేస్తారని భయపడి తమ విశ్వాసాన్ని ఒప్పుకొనలేదు. "వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42, 43).

అబ్రాహాము యొక్క విశ్వాసము యేసు శిష్యుల యొక్క విశ్వాసమును పోలియుంది. దేవునితో నడవడం ప్రారంభించాడు, కానీ కొన్నిసార్లు ఆయన విశ్వాసం స్వల్పంగా మరియు వృద్ధికావాల్సిన అవసరం ఉంది. శిష్యులు విశ్వాసము మరియు విధేయతలో ఎదిగి పరిపక్వత పొందుటకు అధికంగా శ్రమపడాలి. వారు సుమారు మూడు సంవత్సరాలు యేసుతో బహిరంగంగా కలిసియుండి ఆయనను వెంబడించిరి; అయినను యేసుని తోటలో బంధించినప్పుడు, వారిని భయము ఆవరించి, రాత్రివేళ వారు పారిపోవడానికి దారితీసింది.

అబ్రాహాము సొదొమ రాజు ముందు, మెల్కీసెదేకు రాజు ముందు మరియు అమోరీయుల సోదరుల ముందు మహోన్నతుడైన యెహోవాయందు ఆయన విశ్వాసమును ఒప్పుకున్నాడు (14:22–24). ఈ సమయానికి అబ్రాహాము జీవితంలో, దేవుని వాగ్దానమందు నమ్మికయుంచడం మాత్రమే కాదుగాని ఆయనయందు కూడా నమ్మికయుంచి; ఆయనతో ఇంతకు ముందు చేసినదాని కంటే కూడా ఒక లోతైన తీర్మానమును చేసికొనెను. కనుక, "ఆయన (దేవుడు) అది (విశ్వాసం) అతనికి నీతిగా ఎంచెను (15:6) అని వాక్యం చెప్తుంది. పౌలు రోమా పత్రికలో ఈ ఆలోచనను తీసుకొని, కేవలం రెండు విధాలుగా నీతి ఉండవచ్చు అని చెప్పాడు: (1) ఒక మనిషి స్థితిని సంపాదించడానికి మంచి పనులు చేయడం ద్వారా నీతిని సాధించవచ్చు , లేదా (2) యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా దేవుని దయ యొక్క బహుమతిగా నీతిని పొందగలము

(రోమా. 4:1–5). దేవుని దృష్టిలో ఒకవేళ మంచి కార్యాలు చేయడం ద్వారా నీతిని లేదా విలువను పొందుకోగలిగితే, అప్పుడు మనం “నేను ఏమి చేసానో చూడు!” అని ప్రగల్భాలు పలకొచ్చు. అయితే, అది అసాధ్యం! అంతా మనం ఏమి చెప్పగలమంటే “దేవుడు నాకోసం రక్షకుడైన యేసు ద్వారా ఏమి చేసాడో చూడు, నేను అయోగ్యుడను.” మనుష్యులు సాధించడం ద్వారా రక్షణ రాదు; ఇది యేసు చేసిన దైవ ప్రాయశ్చిత్తం ద్వారా ఇవ్వబడుతుంది, ఆయన లోక పాపముల కొరకు మరించాడు గనుక మానవులు కృప ద్వారా “నీతి దానము” పొందుదురు (రోమా. 3:20–22; 5:17). దేవుడు విశ్వాసం ద్వారా అబ్రాహామును నీతిగా ఎంచిన విధంగానే మనలను కూడా నీతిగా ఎంచుతాడు. మనం “క్రీస్తులోనికి బాప్తిస్మము” పొందినప్పుడు మనం ఆయన కుమారులవుతాము మరియు అబ్రాహా ముతో చేయబడిన దైవ వాగ్దానమునకు “వారసులం” (గలతీ. 3:26–29).

*అతని విశ్వాసం దృఢీకరించబడింది.* పితరునికి దేవుడు ఎలాటివాడో, అబ్రాహాము కొరకు ఏమిచేసాడో అను శుభవార్తను మొదట దేవుడు అబ్రాహాముకు గుర్తు చేయడం ద్వారా అతని విశ్వాసమును బలపరచడానికి సహాయపడ్డాడు. ఆయన ఇలా చెప్పాడు, “నీవు ఈ దేశమును స్వతంత్రించు కొనునట్లుదాని నీకిచ్చుటకు కల్దీయుల ఊరను పట్టణములోనుండి నిన్ను ఇవతలకు తీసుకొని వచ్చిన యెహోవాను నేనే అని చెప్పెను” (15:7). ఇదే కారణము చేత పౌలు రోములోను మరియు కొరింథులోను సువార్త ప్రకటించాలని ఆశపడెను: క్రీస్తు యేసు మరణం, సమాధి మరియు పునరు త్థానం ద్వారా దేవుడు ఏమి చేసెనో గుర్తుచేస్తూ క్రైస్తవుల విశ్వాసమును బలపరచి ధృడపరచెను (రోమా. 1:15 16; 1 కొరింథీ. 15:1–4).

సరిగా ఉపయోగించినయెడల, జ్ఞాపకశక్తి అనేది వ్యక్తిగత జీవితాలలో విశ్వాసమును మరియు నిరీక్షణను ఉత్తేజపరుస్తాయి అని సరిగ్గా చూపాయి. సమస్య ఏమిటంటే, మనం గుర్తుంచుకొనవలసిన వాటిని మర్చిపోతాం, మర్చిపోవలసిన వాటిని గుర్తుంచుకుంటాము. మనకు లేదా మన ప్రియమైన వారికి వ్యతిరేకముగా జరిగిన నేరాలను అరుదుగా మర్చిపోతాం, కాని కొన్ని క్రైస్తవ జీవితానికి సంబంధించిన కొన్నిసుత్రాలను గుర్తుంచుకోవడానికి కష్టంగా అనిపిస్తుంది. అపరాధం లేదా క్రూరత్వం అనేవి క్రీస్తులో ఉన్న మన ఆనందమును దోచుకుంటాయి మరియు ఇతరులకు ఇచ్చే మన సాక్ష్యాన్ని నాశనం చేస్తాయి.

పౌలు తను మార్పుచెందక మునుపు క్రైస్తవులను హింసించానను భావనతో క్రుంగిపోలేదు లేదా యూదుల చేతిలో మరియు అబద్ధ సహోదరుల చేతిలో అన్యాయంగా బాధపడ్డానని క్రుంగిపోలేదు. అయితే, అతను చెప్పాడు, “అయితే ఒకటి చేయుచున్నాను; వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు, క్రీస్తుయేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునాకు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తుచున్నాను” (ఫిలిప్పీ.

3:13, 14). తనకు దయను మరియు క్షమాపణను చూపించి, తన జీవితమును పూర్తిగా మార్చి, ఇతరులకు సువార్త ప్రకటించుటకు పంపిన ప్రభువును మహిమపరచుటకు తన మునుపటి పాపములను పౌలు పేర్కొన్నాడు. పౌలు తన వ్యక్తిగత చరిత్రను వర్ణించింది, తన వ్యాదిగ్రస్తమైన మునుపటి జీవితంలో నివసించడానికి కాదు కాని, ఈ విధంగా చెప్పడానికి, "పాపులలో ప్రదానుడనైన నన్నే దేవుడు ప్రేమించి, క్షమించి మరియు రక్షిస్తే, ఎటువంటి పాపాలు లేదు నేరాలు చేసినవారైనా అందరికీ నిరీక్షణ ఉంది (అపొ. 9:1–22; 22:3–21; 26:2–23; 1 తిమోతి 1:12–17).

రెండవదిగా, అతని సంతానం కనాను దేశమును స్వాధీనపరచు కుంటారు అని నిబంధన దేవుడు చేసినప్పుడు, అబ్రాహాము విశ్వాసమును ధృవీకరించాడు. ప్రాచీన ప్రపంచములో, నిబంధనలు చులకనగా చేసుకునేవారు కాదు లేదా నిర్లక్షంగా వదిలేసేవారు కాదు. నిబంధనను భంగపరచడం అంటే అది ఒక తీవ్రమైన విషయం మరియు ఎక్కవగా అది నిందితుడి మరణానికి దారితీసేది (యిర్మీయా 34:12–22). నిబంధనలలో ఎక్కువగా ఒకటి లేక రెండు జంతువులను బలి అర్పించి మరియు నిబంధనను పాటించేవారిగా ఉంటామని దేవుని యెదుట ఒక ఒడంబడికను చేసుకునేవారు.

ఈ సందర్భంగా, అబ్రాహాము కూడా నిబంధనను ఆమోదించడానికి కొన్ని జంతువులను చంపినప్పటికీ, దేవుడే నిబంధనను చేసెను. ఇది భవిష్యత్తును గూర్చిన ఒక ప్రకటనతో మొదలైంది: "నీ సంతతివారు తమది కాని పరదేశమందు నివసించి ఆ దేశపువారికి దాసులుగా నుందురు, వారు నాలుగువందల యేండ్లు వీరిని శ్రమ పెట్టుదురు" (15:13). అప్పుడు దేవుడు శ్రమపెట్టేవారిని "తీర్పు తీర్చెదను" అని వాగ్దానం చేసి మరియు అబ్రాహాము సంతానం తరువాత "మిక్కిలి ఆస్తితో బయలుదేరివచ్చెదరు" అని చెప్పెను (15:14). చివరి హామిగా, "ఐగుప్తు నది మొదలుకొని గొప్ప నదియైన యూఫ్రటీసు నదివరకు ఈ దేశమును ... నీ సంతానమున కిచ్చియున్నానని" అబ్రాహాముతో నిబంధన చేసెను (15:18).

సీనాయి పర్వతం దగ్గర మోషే ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులతో నిబంధన చేసినప్పుడు ఇవే లక్షణాలు కలిగియున్నది. అబ్రాహాముతో నిబంధన చేసినప్పుడు, దేవుడు ఎవరు మరియు ఇశ్రాయేలీయులను దీవించి, విమోచించడానికి ఆయన ఏంచేసెను అను శుభావార్తతో మొదలైంది: "నీ దేవుడైన యెహోవాను నేనే; నేనే దాసుల గృహమైన ఐగుప్తు దేశములో నుండి నిన్ను వెలుపలికి రప్పించితిని" (నిర్గమ. 20:2). తరువాత అది పది ఆజ్ఞలతో మరియు మీరు నాకు "యాజక రూపమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను" (నిర్గమ. 19:6) ఉండుటకు కొన్ని విధులతో కొనసాగింది (నిర్గమ. 20:3–23:33). తరువాత, మోషే "యెహోవా మాటలన్నిటిని విధులన్నిటిని ప్రజలతో వివరించి చెప్పెను. ప్రజలందరూ– యెహోవా చెప్పిన మాటలన్నిటి ప్రకారము చేసెదమని

యేకశబ్దముతో ఉత్తరమిచ్చిరి" (నిర్గమ. 24:3). అప్పుడు దహనబలులుగా మరియు సమాధాన బలులుగా కోడెలను వధించిరి, మరియు మోషే వాటి రక్తములో సగము తీసుకొని బలిపీఠం మీద ప్రోక్షించెను. మోషే అదనపు రక్తమును తీసుకుని ప్రజల మీద ప్రోక్షించి, దేవుని మరియు ప్రజలను ఒక నిబంధన అనుబంధంలో బలముగా బంధించెను. అది సంపూర్ణమైన తరువాత ఇలా చెప్పాడు, "ఇదిగో ఈ సంగతులన్నిటి విషయమై యెహోవా మీతో చేసిన నిబంధన రక్తము ఇదే అని చెప్పెను" (నిర్గమ. 24:8).

తరువాత బైబిల్ రచయితలు యేసు లోక పాపమునకు ప్రాయిశ్చార్థ బలిగా అర్పించబడిన ఒక దేవుని గొర్రె పిల్లగా చెప్పడానికి ఈ నిబంధన భాషను వాడారు (యెష. 53:10, 12; యోహాను 1:29, 36; రోమా. 3:25; 1 యోహాను 1:7; 2:2). పస్కా భోజనం అప్పుడు ప్రభుభోజనమును ఏర్పాటు చేసినప్పుడు, యేసు ఒక రొట్టె పట్టుకొని, "ఇది నా శరీరము." గిన్నె పట్టుకొని తన శిష్యులతో "ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుతున్న నిబంధన రక్తము" అని చెప్పెను (మత్తయి 26:26, 28). రక్తమోడుతున్న అబ్రాహాము మరియు మోషే నిబంధనలు దేవునికి మరియు ప్రజలకు మధ్య సంబంధమును స్థిరపరచాయి, కనుక యేసు రక్తము దేవుని పిల్లలుగా సంబధం కలిగియుండుటకు హామీ ఇస్తుంది. జంతు బలులు, వాగ్దాన దేశమైన కనానును ముద్రవేసి ఉంచాయి, అయితే అందరికొరకు సంపూర్ణముగా అందరి కొరకు ఒకే సారి బలియైన యేసు మనకు "శ్రేష్టమైన దేశమును" పరలోక దేశమును" ఇస్తున్నాడు (హెబ్రీ. 11:16; 12:22).

*ముగింపు*. వాగ్దానము చేయబడిన దానిని పొందుకొనుటకు, దేవునితో మనం చేసుకున్న తీర్మానములో నమ్మకంగా ఉండాలి మరియు "జీవముగల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసం లేని దుష్టహృదయాన్ని" పెంపొందించుకోకూడదు (హెబ్రీ. 3:12). మొదటి తరములైన ఇశ్రాయేలీయులకు ఇదే జరిగింది. వారి నిబంధన నుండి తప్పిపోయి, దేవునిని తిరస్కరించి, అరణ్యములో మరణించారు. అందుకని వారు వాగ్దాన దేశములో "విశ్రాంతిని" ఆనందించలేదు (హెబ్రీ. 4:3). మొదటి శతాబ్దములో, కొంతమంది యూదా క్రైస్తవులు, నూతన నిబంధనలో క్రీస్తే పాపములకు కొరకు బలియాయెను అను సత్యము నుండి మళ్లే ప్రమాదములో ఉన్నారు (హెబ్రీ. 10:26). వారి ఆలోచనలు మరియు కార్యములు తీవ్రమైన తప్పులుగా ఉన్నవని హెచ్చరించబడ్డారు; "దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి," తాను "పరిశుద్ధపరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి" "కృపకు మూలమగు ఆత్మను" తిరస్కరించినవారిగా ఉన్నారు (హెబ్రీ. 10:29). హెబ్రీ రచయిత వారిని ప్రభువువైపు తిరగమని లేదా "మరణము కంటే "దండనకు పాత్రులుగా" అవుతారని హెచ్చరించాడు (హెబ్రీ. 10:29).

ప్రతి యుగములో ఉన్న దేవుని ప్రజలకు ఇదే హెచ్చరిక వర్తిస్తుంది: ఆయన లేకుండా కూడా మన రక్షణ మరియు నిత్య గమ్యము సురక్షితముగా ఉంటుందనేటట్లు, మన క్రియల ద్వారాగాని మాటల ద్వారాగాని క్రీస్తు బలిని తేలికగాను లేక ఆసరగా మనం ఎన్నడు తీసుకొనకూడదు. పేతురు చెప్పెను "ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను" (అపొ. 4:12).

## షరతుల స్వభావం కలిగిన దేవుని వాగ్దానములు (15:7–21)

ఈ రోజుల్లో కొంతమంది మద్దతు పలికిన ప్రముఖ దృశ్యం ఏమిటంటే, ఇశ్రాయేలు దేశం (ప్రాచీన కనాను) కేవలం యూదులది మరియు దేవుడు ఆ దేశమును వారికి షరతులు లేకుండా ఎవరూ తిరిగితీసుకోలేని బహుమతిగా ఇచ్చాడు.[21] ఈ అభిప్రాయాన్ని విశేషంగా తీసుకునే వారు, పాత నిబంధన వాగ్దానాలు షరతులతో కూడినవైనప్పటికీ, భూమికి సంబంధించిన వాగ్దానాలు మాత్రం షరతులు లేనివిగా ఉన్నాయి అని కొంతమంది అంటారు ఎందుకంటే, దేవుడు అబ్రాహాముకు మరియు తన సంతానమునకు కనాను దేశమును శాశ్వతంగా ఇస్తానని ప్రమాణం చేసాడు అయితే, దేవుని మరియు ఆయన గుణములను గురించి మాట్లాడేటప్పుడు మినహా, "శాశ్వతం" (עוֹלָם, *'olam*) అను పదం "నిత్యము" అను దాని కంటే తాత్కాలికమైనవి మరియు ఒక యుగం వరకు లేదా అనిశ్చితమైన కాలమైన (ఎక్కువ లేక తక్కువ) పద్ధతులను మరియు సూత్రాలను సూచిస్తుంది తరువాత, ప్రవచనాలు మరియు వాగ్దానాలు దేవుని నిబంధనతో కలసి ఉన్నపుడు కూడా, షరతులతో ఉంటాయని మనం తెలుసుకోవాలి.

1. *షరతుల స్వభావం కలిగిన భూమి వాగ్దానం.* వాగ్దాన దేశములోకి వెళ్లేముందు, అరణ్యములో ఇశ్రాయేలీయులకు ఇచ్చే ఒక ఉపన్యాసములో స్పష్టంగా హెచ్చరించెను.

> మీ *పితరులైన* అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబుతో *ప్రమాణం* [שָׁבַע, *shaba'*] చేసిన దేశములోకి దేవుడు మిమ్మల్ని ప్రవేశపెట్టినప్పుడు ... యెహోవాను మరువకుండ జాగ్రత్తపడుము ... మీరు ఇతర దేవతలను, అనగా మీ చుట్టునున్న జనముల దేవతలను సేవింపకూడదు, నీ మధ్యను నీ దేవుడైన యెహోవా రోషముగల దేవుడు; *గనుక నీ దేవుడైన యెహోవా కోపాగ్ని ఒకవేళ నీ మీద రగులుకొని నీ దేశములో నుండకుండ* నిన్ను *నశింపజేయును* (ద్వితీ. 6:10–15; వక్కాణం జోడించబడినది).

మోషే ప్రకారం, ఇశ్రాయేలీయులు దేవునికి అవిధేయులైతే, వారు భూమిని మాత్రమే పోగొట్టుకోరు గాని దాని ఉనికిని కూడా కోల్పోతారు. వాగ్దాన దేశములో

ఇశ్రాయేలీయుల మనుగడ గురించి దేవుడు ఒక ఒప్పందం చేసుకునప్పటికి, కొనసాగుతున్న నెరవేర్పు మాత్రం షరతుతో కూడినది.

నిబంధన యొక్క దీవెనలు మరియు శాపాల మధ్యలో (ద్వితీ. 28:1–21), మోషే షరతులతో కూడిన “అయితే అప్పుడు” స్వభావం కలిగి దేవుడు ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనను నొక్కి చెప్పాడు:

> నీవు నీ దేవుడైన యెహోవా మాట శ్రద్ధగా విని, ఆయన ఆజ్ఞలను అనుసరించిన యెడల, నీ దేవుడైన యెహోవా భూమిమీదనున్న సమస్త జనములకంటే నిన్ను హెచ్చించును. ఆయన తనకు ప్రతిష్టజనముగా నిన్ను స్థాపించును, నేడు నేను నీకు *అజ్ఞాపించుచున్న* [*shaba'*] *యెహోవా ఆజ్ఞలను విని వాటిని అనుసరించి గైకొనిన యెడల* … యెహోవా నీకిచ్చెదనని నీ పితరులతో ప్రమాణము [*shaba'*] చేసిన దేశమున యెహోవా నీ గర్భఫల విషయములోను, నీ పశువుల విషయములోను నీ నేలపంట విషయములోను, సమృద్ధిగా మేలు కలుగజేయును.
>
> నీ దేవుడైన యెహోవా మాట విననియెడల ఈ శాపములన్నియు నీకు సంభవించును నీవు స్వాధీనపరచుకొనబోవు దేశములో నుండకుండ నిన్ను క్షీణింపజేయువరకు యెహోవా తెగులు నిన్ను వెంటాడును (ద్వితీ. 28:1–21; వక్కాణం జోడించబడినది).

దేవుడు ఇశ్రాయేలీయులకు కనాను దేశమును ఇస్తానని ప్రమాణము చేసినప్పుడు, ప్రజలు ఆయనపై విధేయత చూపే షరతులతో కూడినదిగా స్పష్టం చేయబడింది. వాస్తవానికి, బైబిల్ రచయితలు, ప్రమాణమును రెండు వైపులా పదునుగలదిగా భావించారు: ఇశ్రాయేలీయులు దేవుని వాగ్దానమును వినిన వారైతే దీవెనలను పొందుకుంటారు, అవిధేయతగా ఉంటే శాపాలను పొందుకుంటారు. ఈ విధంగా దానియేలు క్రీ.పూ. 605లో మొదటి చెరగొనిపోయిన వారిలో ఒకడిగా, ఇశ్రాయేలీయులు దేశమును కోల్పోవడం మరియు బబులోను దాస్యం గురించి వివరించాడు.

> ఇశ్రాయేలీయులందరు నీ ధర్మశాస్త్రనతిక్రమించి నీ మాట వినక తిరుగుబాటు చేసిరి; మేము పాపము చేసితిమి గనుక – నేను *శపించెదనని నీవు నీ దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము* [שְׁבוּעָה, *sh$^{e}$bu'ah*] *చేసియున్నట్లు ఆ శాపమును మా మీద కుమ్మరించితివి* … యెరూషలేములో జరిగిన కీడు మరి మరి ఏ దేశములోను జరుగలేదు; ఆయన మా మీదికిని, మాకు ఏలికలుగా ఉండు మా న్యాయాధిపతుల మీదికిని ఇంత గొప్ప కీడు రప్పించి, తాను చెప్పిన మాటలు నెరవేర్చెను (దాని. 9:11, 12; వక్కాణం జోడించబడినది).

క్రీ.పూ. 587లో బబులోను యెరూషలేమును ముట్టడి వేసినప్పుడు,

యూదా రాజ్యము యొక్క కడవరి దినాలలో, యిర్మీయా సంతాపపడెను. ప్రవక్తకు సత్యం తెలిసి దేవుని హెచ్చరికలను జారీ చేసెను. దేవుడు ప్రమాణము చేసిన విధముగా వాగ్దాన దేశమును స్వాస్థ్యముగా ఇచ్చుటకంటే, ప్రజల అవిధేయత వలన యూదా మీదికి ఒక గొప్ప విపత్తు రాబోతుంది అని వ్రాసాడు:

> సూచక క్రియలను మహత్కార్యములను జరిగించి ఐగుప్తు దేశములోనుండి నీ ప్రజలను రప్పించి ... *మీ కిచ్చెదనని వారి పితరులతో* ప్రమాణము [*shaba'*] చేసి, ఈ దేశమును వారి కిచ్చితివి ... వారు ప్రవేశించి దానిని స్వతంత్రించుకొనిరి గాని, *నీ మాట వినకపోయిరి, నీ ధర్మశాస్త్రము అనుసరించకపోయిరి* ... ; *గనుక ఈ కీడంతయు వారిమీదికి రప్పించియున్నావు*. ముట్టడి దిబ్బలను చూడుము, పట్టణమును పట్టుకొనుటకు అవి దానికి సమీపించుచున్నవి; దాని మీద యుద్ధముచేయుచుండు కల్దీయుల చేతికి ఈ పట్టణము అప్పగింపబడును; నీవు సెలవిచ్చినది సంభవించెను (యిర్మీయా 32:21–24; వక్కాణం జోడించబడినది).

తన సమకాలికులు మారుమనస్సు పొంది దేవుని వైపు తిరగకపోతే తమ భూమిని కోల్పోతారని వారిని ఒప్పించడంలో యిర్మీయా వంటి ప్రవక్తలకు కష్ట సమయం కలిగింది. ఆ యూదులు, ఈ రోజుల్లో కొంతమంది వలె, భూమికి సంబంధించిన ప్రవచనాలు షరతులతో కూడినది అను సత్యమును అంగీకరించలేదు. ప్రజలు వారి పితరులకు ప్రమాణము చేయబడిన వాగ్దానములలో ఒకేవైపు తీసుకొని, వాటిని స్వతంత్రంగా అనువదిస్తారు. వారు దేవునికి మరియు మోషే నిబంధనకు నమ్మకంగా ఉండాలనే సత్యాన్ని నిర్లక్ష్యంగా చూస్తారు.

2. *షరతుల స్వభావం కలిగిన సింహాసన వాగ్దానం.* దేవుడు చేసిన కొన్ని వాగ్దానాలు షరతులు లేనివిగా కనిపించవచ్చు, ఎందుకంటే ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకించి షరతులు చెప్పలేదు. దీనికి ఉదాహరణ 2 సమూయేలు 7:16లో దేవుడు దావీదు సింహాసనం గురించి ప్రమాణము చేసినప్పుడు కనిపిస్తుంది: "నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యమూ స్థిరమగును, నీ సింహాసనము నిత్యమూ స్థిరపరచబడును అనెను." ఈ ప్రకటన, చాలా మంది యూదులకు, వారు ఎంత భ్రష్టులైనా, విగ్రహారాదికులైన లేక మోషే నిబంధనకు ద్రోహులైనా, యెరూషలేము పతనమునమునకు గాని దావీదు ప్రభుత్వం విడవడానికి గాని దేవుడు ఒప్పుకోడు అని అనుకున్నారు.

కీర్తన 89 ఈ సమస్యను ఉదాహరిస్తుంది. కీర్తనాకారుడు, దేవుడు దావీదుతో చేసిన వాగ్దానమునకు చూపిన యథార్థతను కీర్తిస్తూ ప్రారంభించి, ఇలా చెప్పాడు, "నేను ఏర్పరచుకొనినవానితో నిబంధన చేసియున్నాను, తరతరములకు నీ సింహాసనమును స్థాపించెదనని చెప్పి నా సేవకుడైన దావీదుతో ప్రమాణము

[*shaba'*] చేసియున్నాను" (కీర్తనలు 89:3, 4). దావీదు పిలుపుని, ఆయన అభిషేకమును మరియు దేవునితో ఆయన సంబంధమును అభ్యసించిన తరువాత కీర్తనాకారుడు దేవుని మాటలను మరలా పలికెను: "నా పరిశుద్ధతతోడని నేను ప్రమాణము [*shaba'*] చేసితిని; దావీదుతో నేను అబద్ధమాడను. అతని సంతానము శాశ్వతముగా ఉండుననియు అతని సింహాసనము సూర్యుడున్నంతకాలము నా సన్నిధిని ఉండుననియు చంద్రుడున్నతకాలము అది నిలుచుననియు మింటనుండు సాక్షి నమ్మకముగా ఉన్నట్లు అది స్థిరపరచబడును" (కీర్తనలు 89:35–37).

అయితే ఈ కీర్తన రెండవ భాగములో అభిప్రాయము వేరుగా ఉంది. మారని దేవుని ప్రేమ, మారినదిగా ధ్వనిస్తుంది; ఆయన దావీదుతో చేసిన వాగ్దాన నిబంధనను ప్రశ్నిస్తుంది. దేవుడు "అభిషేకించిన" (రాజు) "విడనాడి విసర్జించబడ్డాడు" (కీర్తనలు 89: 38), మరియు దేవుడు ఎప్పుడు చేయొద్దు అన్నది జరిగింది: "నీ సేవకుని నిబంధన నీకసహ్యమాయెను; అతని కిరీటము నేల పడద్రోసి అపవిత్రపరచియున్నావు. అతని కోతలు పాడుచేసియున్నావు ..." (కీర్తనలు 89:39, 40). ఊహించనిది బయటకు వచ్చింది: "అతని వైభవమును మాన్పియున్నావు మరియు అతని సింహాసనమును నేల పడగొట్టియున్నావు" (కీర్తనలు 89:44). దీనితో, కీర్తనాకారుడు వ్యసనసూచకమైన ప్రశ్నను పలికాడు: "ప్రభువా నీ విశ్వాస్యతతోడని నీవు దావీదుతో ప్రమాణము చేసిన తొల్లిటి నీ కృపాతిశయములెక్కడ?" (కీర్తనలు 89:49).

యెరూషలేము పతనమైపోయింది, దావీదు యొక్క రాజకుటుంబం నిలిచిపోయింది, దేవుని ప్రజలు తమ దేశమును పోగొట్టుకున్నారు, ఇవన్ని కూడా చాల విచారకరమైన సంగతులే కదా; కాని ఈ సందర్భంలో కీర్తనకారుని యొక్క అవగాహన తప్పైనదిగా ఉంది ఎందుకంటే ఆయన మోషే నిబంధనను కాకుండా దావీదు నిబంధనను ప్రాథమికమైనదిగా చూశాడు. దావీదునకు దేవుడిచ్చిన వాగ్దానము వాస్తవంగా షరతులతో ఉన్నదిగా చాలా వాక్యభాగములు బయలుపరుస్తుంటే దానిని సంపూర్ణమైనదిగాను మరియు షరతులు లేనిదిగాను పరిగణించే ఈనాటి చాలా మంది యూదులు మరియు ఇవాంజెలికల్ క్రైస్తవుల వలెనే కీర్తనకారుడు కూడా పొరపాటును చేశాడు.

దీనికి ప్రధానమైన ఉదాహరణ యెరూషలేము దేవాలయము యొక్క ప్రతిష్ఠ కార్యక్రమమునకు సంబంధించినదిగా ఉంది, అక్కడ దేవుడు సొలొమోనుకు సింహాసనము, రాజ్యము, దేశము మరియు దేవాలయములను గూర్చిన వాగ్దానములు షరతులతో కూడుకున్నవిగా తెలిపాడు. ఇశ్రాయేలీయులు యెహోవాకు అపనమ్మకస్తులుగా ఉండి ఇతర దేవుళ్లను పూజించినప్పుడు ఈ వాగ్దానములన్నిటిని కోల్పోతారని దేవుడు అన్నాడు. 1 రాజులు 8వ అధ్యాయంలో సొలొమోను చేసిన ప్రార్థనకు బదులుగా దేవుడు అంటాడు,

నా సముఖమందు నీవు చేసిన ప్రార్థన విన్నపములను నేను అంగీకరించితిని, నా నామమును అక్కడ సదాకాలము ఉంచుటకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశుద్ధపరచియున్నాను; నీతండ్రియైన దావీదు నడిచినట్లు నీవును యథార్థహృదయుడవై నీతిని బట్టి నడచుకొని నీ తండ్రియైన దావీదునకు నేను సెలవిచ్చియున్నట్లు ఇశ్రాయేలీయుల మీద నీ సింహాసనమును చిరకాలమువరకు స్థిరపరచుదును.

అయితే మీరేగాని మీ కుమారులే గాని యేమాత్రమైనను నన్ను వెంబడించుట మాని, ... యితరమైన దేవతలను కొలిచి పూజించినయెడల నేను ఇశ్రాయేలీయుల కిచ్చిన యీ దేశములో వారిని ఉండనియ్యక వారిని నిర్మూలము చేసి, నా నామమునకు నేను పరిశుద్ధ పరచిన యీ మందిరమును నా సముఖములో నుండి కొట్టివేసెదను; ఇశ్రాయేలీయులు సర్వజనులలో చెదరిపోయి సామెతగాను హేళనగాను చేయబడుదురు (1 రాజులు 9:3–7).

దావీదు సింహాసనము యొక్క తాత్కాలిక గుణము, కీర్తన. 132:11, 12లో దేవుని యొక్క వాగ్దానము మోషే నిబంధనపట్ల తన ప్రజలు చూపే విధేయతపై దాని ఉనికిని ఆధారము చేసుకుంది అని చెప్పిన వచనములో ఉద్ఘాటించబడింది:

నీ గర్భఫలమును నీ రాజ్యముమీద నేను నియమింతును.
నీ కుమారులు నా నిబంధనను గైకొనినయెడల
నేను వారికి బోధించు నా శాసనమును వారు అనుసరించినయెడల
వారి కుమారులుకూడ నీ సింహాసనముమీద నిత్యము కూర్చుందురని
యెహోవా సత్యప్రమాణము దావీదుతో చేసెను ఆయన మాట తప్పనివాడు.

ఈ వాక్యంలో యెహోవా కొరకు ఉపయోగించిన "యెడల" అనే అర్హత మాట దావీదు మరియు అతని సంతానమునకు ఆయన చేసిన ప్రమాణములు సంపూర్ణమైనవి కావని వెల్లడిచేస్తున్నాయి.

3. *తిరిగివచ్చుటను గూర్చిన వాగ్దానము యొక్క షరతుల గుణము.* చాలా వరకు ప్రవచనములు చెరగొన్నవారు వారివారి చెరకాలము ముగిసిన తరువాత తమ వాగ్దాన దేశమునకు తిరిగివచ్చి తిరిగి ఐక్యమౌతారని, అలాగే దావీదు యొక్క సింహాసనమును తిరిగి నిర్మిస్తారని (యెహెజ్కేలు 37:1–28; యిర్మీయా 23:1–8) ముందుగానే చెప్పాయి. ఈ ఆశలు కూడా ప్రజలు దేవునివైపు మళ్లివచ్చే విధానముపై ఆధారపడి ఉన్నాయి. ఇందును గూర్చి చెప్పుకోదగ్గ ఉదాహరణ ఒకదానిని 2 దినవృత్తాంతములు 30వ అధ్యాయములో కనుగొనగలం. ఉత్తరపు రాజ్యమైన ఇశ్రాయేలు అష్షూరు దేశమునకు పడిపోయిన తరువాత, యూదాలో హిజ్కియా కొన్ని సంస్కరణలను చేశాడు. అప్పుడు రాజు ఒకప్పుడు ఇశ్రాయేలుగా ఉన్న ప్రదేశములో మరియు యూదా రాజ్యమంతటిలో అంచెవాండ్రను పంపి ఆ దేశములో ఇంకను మిగిలి ఉన్న యూదులు పస్కా పండుగను ఆచరిస్తుండగా

యెరూషలేములో కూడి దేవుని పట్ల తమ తీర్మానములను పునఃప్రతిష్ఠించుకొనవలసినదిగా ఆహ్వానిస్తూ వారికి తాకీదులు పంపాడు (2 దిన. 30:1–5). హిజ్కియా యొక్క ఆహ్వానము చదివితే,

> ఇశ్రాయేలువారలారా, అబ్రాహాము ఇస్సాకు ఇశ్రాయేలుల దేవుడైన యెహోవావైపు తిరుగుడి; మీరు తిరిగినయెడల మీలో అష్షూరురాజుల చేతిలోనుండి తప్పించుకొని శేషించినవారివైపు ఆయన తిరుగును ... మీ పితరులవాలే మీరు అవిధేయులుగాక యెహోవాకు లోబడి, ఆయన శాశ్వతముగా పరిశుద్ధపరచిన ఆయన పరిశుద్ధమందిరములో ప్రవేశించి, మీ దేవుడైన యెహోవా మహోగ్రత మీ మీదినుండి తొలగిపోవునట్లు ఆయనను సేవించుడి. మీరు యెహోవా వైపు తిరిగినయెడల మీ సహోదరులయెడలను మీ పిల్లల యెడలను చెరతీసికొనిపోయిన వారికి కనికరము పుట్టును, వారు ఈ దేశమునకు తిరిగి వచ్చెదరు. మీ దేవుడైన యెహోవా కరుణాకటాక్షములు గలవాడు గనుక మీరు ఆయనవైపు తిరిగినయెడల ఆయన మీయందు ప్రసన్నుడగును (2 దిన. 30:6b–9).

అష్షూరు యొక్క చెరనుండి తిరిగి రావడం అనేది ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలులో శేషించినవారి యొక్క పశ్చాత్తాపముపై ఆధారపడి ఉంది. దేవుని ఆరాధించుటకుగాను తమ సహోదరులైన యూదులతో యెరూషలేము చేరుటకు వారు ఇష్టత చూపాలి. అయినను, హిజ్కియా పంపించిన తాకీదులకు వచ్చిన బదులు ఈ నివేదిక తెలుపుతున్నట్లుగా చాలా నిరుత్సాహకరంగా ఉంది:

> అంచెవాండ్రు జెబూలూను దేశమువరకును, ఎఫ్రాయిము మనష్షే దేశములలోనున్న ప్రతి పట్టణమునాకును పోయిరి గాని అచ్చటివారు ఎగతాళిచేసి వారిని అపహసించిరి. అయినను ఆషేరు మనష్షే జెబూలూను దేశముల వారిలోనుండి కొందరు కృంగిన మనస్సుతో యెరూషలేమునకు వచ్చిరి (2 దిన. 30:10, 11).

ఈ వాక్యము యొక్క భావము మనకు ఏమి తెలుపుతుందంటే ఉత్తర రాజ్యములో శేషించినవారిలో అధికశాతము మనుషులు పశ్చాత్తాప మునొంది యెహోవావైపు తిరిగి రమ్మని హిజ్కియా ఇచ్చిన పిలుపును పరిహసించగా, కేవలం కొంతమంది మాత్రమే దేవుని యెదుట తమనుతాము తగ్గించుకున్నారు అని. ఈ రెండు రాజ్యముల మధ్య సుదీర్ఘ చరిత్రకాలంలో నెలకొన్న సమస్యాత్మక ద్వైపాక్షిక సంబంధాలు బహుశా ఇశ్రాయేలులో శేషించినవారి హృదయకాఠిన్యమును తీవ్రతరం చేసియుంటాయి, కాని యూదాతో వారు కలవడానికి చేసిన తిరస్కారం యూదా దేశము యొక్క సహోదరులు అష్షూరు చెరనుండి తిరిగివచ్చి బబులోను చెర తరువాతవారితో కలవడములో గల సాధ్యాపసాద్యాలను నిర్వీర్యం చేసింది.

షరతుల స్వభావము గల భూ చెర నుండి తిరిగి వచ్చుటతో కలిపి, చెర తరువాత యెరూషలేమునకు తిరిగివచ్చిన ఒక యూదుల బృందం కొరకు నెహెమ్యా చేసిన ప్రార్థనలో పొందుపరచబడియుంది:

> నీ సేవకుడైన మోషేతో నీవు సెలవిచ్చిన మాటను జ్ఞాపకము తెచ్చుకొనుము; అదేదనగా–మీరు అపరాధము చేసినయెడల జనులలోనికి మిమ్మును చెదరగొట్టుదును. అయితే మీరు నావైపు తిరిగి నా ఆజ్ఞలను అనుసరించి నడిచినయెడల, భూదిగంతములవరకు మీరు తోలివేయబడినను అక్కడ నుండి సహా మిమ్మునుకూర్చి, నా నామము ఉంచుటకు నేను ఏర్పరచుకొనిన స్థలమునకు మిమ్మును రప్పించెదనని నీవు సెలవిచ్చితివి గదా (నెహెమ్యా 1:8, 9).

ఇశ్రాయేలు చెర నుండి తిరిగి వచ్చి ఆ దేశమును తిరిగి స్వాధీనపరచుకొనుట అనునది ప్రజలు దేవుని వైపు తిరిగి ఆయన ఆజ్ఞలకు విధేయులయ్యే దానిపై ఆధారపడి ఉంది. గొప్ప నిరీక్షణను గూర్చిన దేవోక్తులు (యిర్మీయా 23; యెహెజ్కేలు 37 చూడండి) కేవలం పరిమితముగా మరియు పాక్షికముగానే నెరవేర్చబడినవి ఎందుకనగా చెరగొనబడినవారిలో ఎక్కువ మంది ఎప్పుడూ పశ్చాత్తాపపడనే లేదు. యెషయా దేవుని "సేవకుడై"న ఇశ్రాయేలును గూర్చి మాట్లాడుతూ చెరలో "అపహరింపబడి దోపుడు సొమ్మయిన" తరువాత కూడా దేవుని పిలుపును వినక ఆయన ధర్మశాస్త్రమును అనుసరింపని "చెవిటి" వారిగా మరియు "గ్రుడ్డి" వారిగా అభివర్ణించాడు (యెష. 41:8; 42:18–22). ఇంకొక విధంగా, తమ విషాదకరమైన అనుభవములనుండి నేర్చుకొనుటలో మరియు దేవుని వైపు తిరుగుటలో ప్రజలు విఫలమయ్యారు.

ఇశ్రాయేలు మరియు యూదా దేశముల నుండి ఎంతమంది చెరగొనబడ్డారో మనకు తెలియదు. కొందరు ఈ చెరగొనబడిన వారి సంఖ్య 300,000 నుండి 500,000 మధ్య ఉంటుందని, ఇది క్రీ.పూ. 732లో తిగ్లత్పిలేసెరు అనే చక్రవర్తి ఇశ్రాయేలు యొక్క జనాభాలో అధిక భాగమును గలిలయ మరియు యొర్దాను ఆవలిన ఉన్న ప్రాంతమునుండి హరించిన (2 రాజులు 15:29) సన్నివేశంతో మొదలౌతుందని అంటారు. ఈ సంఘటనకు ఒక దశాబ్దము తరువాత క్రీ.పూ. 722లో సమరియ పట్టణము పతనముతో ఇశ్రాయేలు దేశము యొక్క అంతిమ వినాశనము చోటు చేసుకుంది. అష్షూరు రాజు "ఇశ్రాయేలువారిని అష్షూరు దేశములోనికి చెరగొనిపోయెను" అని లేఖనములు మాములుగా చెప్తున్నాయి (2 రాజులు 17:6). ఇరువది సంవత్సరముల తరువాత ఇంకొక అష్షూరు రాజైన సన్హెరీబు యూదా రాజైన హిజ్కియా తనపై తిరుగుబాటు చేసినందున దక్షిణ రాజ్యమైన యూదా రాజ్యము పైకి దండెత్తివచ్చి (2 రాజులు 18:7) ఇతర దేశములతో రక్షణార్థమైన పొత్తు కుదుర్చుకున్నాడు. సన్హెరీబు సైన్యము దేశమును

పాడుచేసింది, మరియు అనేక రాతి పట్టకములపై ఇతని అనేక విజయములు స్మరించుకోబడ్డాయి. ఈ నివేదికల ప్రకారముగా యూదా దేశములో నలభై ఆరు పట్టణములను నాశనం చేసి హిజ్కియా రాజును యెరూషలేములో "పంజరములో ఉండే పక్షి వలె"[22] (2 రాజులు 18:13 చూడండి) మూసిన తరువాత 200,000 మందికంటే ఎక్కువ మంది ప్రజలను చెరగొని పోయాడని చెప్తున్నాయి. క్రీ.పూ. 701లో వేసిన మాటులో రాజధాని పడిపోలేదు, దీనికి కారణం హిజ్కియా యొక్క మనఃపూర్వకమైన ప్రార్థన మరియు దేవుని యొక్క దైవిక జోక్యం (2 రాజులు 19:14–35).

దరిదాపుగా ఒక శతాబ్దం తరువాత, అష్షూరు రాజు యొక్క ఓటమి మరియు నెబుకద్నెజరు బలవంతుడు అయ్యిన తరువాత, యూదా ప్రజలు బబులోను చెరలోనికి తీసుకొనిపోబడ్డారు. ఇది మూడు దఫాలుగా జరిగింది. మొదటిది క్రీ.పూ. 605లో, యెహోయాకీము యేలుబడిలో, నెబుకద్నెజరు సైన్యము దానియేలు మరియు అనేకమంది యవ్వనులను తీసుకొనిపో యినప్పుడు జరిగింది (2 రాజులు 24:1–3; దాని. 1:1–4). రెండవ సమూహం యొక్క చెర క్రీ.పూ. 597లో, రాజైన యెహోయాకీను, రాజ కుటుంబము, మరియు యెరూషలేములోని ముఖ్యులైన వారిలో పదివేల మంది తొలగించబడినప్పుడు జరిగింది (2 రాజులు 24:8–14). సిద్కియా యేలుబడిలో ఆఖరు తిరుగుబాటు క్రీ.పూ. 586లో, బబులోనీయులు యెరూషలేమును దాని గోడలను మరియు సొలొమోను నిర్మించిన దేవాలయమును నాశనం చేసినప్పుడు ముగిసింది. యూదా దేశమును జనాభా రహితంగా చేస్తూ శత్రువు ముందుకు సాగాడు, ఈ క్రమంలో దేశములో ఉన్న నిరుపేదలను ద్రాక్ష తోటమాలులుగా మరియు నాగలి దున్నేవారిగా వదిలేశారు. వారు తమను ఓడించినవారికి పన్నులు కట్టవలసి ఉంది (2 రాజులు 25:1–12). బబులోను దేశము పడిపోయి పారసీక రాజులు వారి దేశంలోని బందీలను తమ సొంత గృహములకు వెళ్లుటకు అనుమతించిన తరువాత కూడా మనకు తెలిసినంత వరకు ఇంత ఎక్కువ సంఖ్యలో ఉన్న బందీలలో కేవలం 10 లేదా 15 శాతం మందే తిరిగి వచ్చారు (ఎజ్రా 2:64; 8:1–20; నెహెమ్యా 2:11, 12 చూడండి).

చెరలో ఉన్నవారు తమ సొంత దేశములకు తిరిగి వెళ్లిపోవచ్చునని కోరేషు ఆజ్ఞ జారీ చేసిన తరువాత దావీదు కుటుంబపు రాజుతో పునారావాసం చేయబడిన దేశమును గూర్చిన మహిమకరమైన ప్రవచనాత్మక దర్శనం జరిగింది–కాని దేవుడు ఊహించిన రీతిగా కాదు, ఎందుకంటే యూదులలో ఎక్కువ శాతం మంది ఎన్నడూ తిరిగిరాలేదు. "దావీదునకు చూపిన శాశ్వతకృప" అని యెషయా పలికిన (యెష. 55:3), దావీదుతో దేవుడు చేసిన "నిత్య నిబంధన"లో సమగ్రమైన భాగము దావీదు సింహాసనము మరియు రాజ్యములను పునఃనిర్మించుట, ఎందుకంటే ఆయన "జనములకు [అన్యజనములకు] సాక్షిగా" (యెష. 55:4)

నియమింపబడ్డాడు. దావీదు బాగా నమ్మిన సైనికులలో ఎక్కువ మంది యెహోవాకు మరియు ఆయనకు కూడా నమ్మకంగా ఉన్న అన్యజనులే: వీరిలో హిత్తీయుడైన ఉరియా (2 సమూ. 11:3–11), రాజు యొక్క ఆరువందల మంది అంగరక్షకులు (2 సమూ. 15:18–22), మరియు ఇతర "బలాఢ్యులు" (2 సమూ. 23:8–39; 1 దిన. 11:10–47). దావీదునకు తన శత్రువులను ఓడించి ఆ తరువాత వారు యెహోవాను మరియు యెహోవా సేవకుడైన ఆయనను సేవించేటట్లు చేసే ఒక విధానం ఉండేది. దేవుని ప్రజలుగా యూదులు ఆయన ఉదాహరణను అనుసరించి వారు "ఎరుగని" "ప్రజలను పిలువ"వలసినవారిగా ఉన్నారు; ఇంకా వారు యెషయా ద్వారా ఇలాగే చెప్పబడ్డారు, "… నిన్నెరుగని జనులు యెహోవా నిన్ను మహిమపరచగా చూచి నీ దేవుడైన యెహోవానుబట్టి ఇశ్రాయేలు పరిశుద్ధ దేవునిబట్టి నీయొద్దకు పరుగెత్తి వచ్చెదరు" (యెష. 55:5).

చెర నుండి దేవుని ప్రజలు తిరిగి వెళ్లడం అనేది అన్యజనులు దేవుని వైపు తిరిగి రక్షించబడులాగున యూదులు ఒకే ఒక్క నిజమైన సార్వభౌమ దేవుని సేవిస్తున్నారని అన్యజనులను ఒప్పించే ఒక విమోచనా క్రియగా ఉండుటకు ఇవ్వబడింది. దేవుని "సేవకుని"గా ఇశ్రాయేలు దేశము "యాకోబు గోత్రపువారిని ఉద్ధరించ"వలెను మరియు "ఇశ్రాయేలులో తప్పింపబడినవారిని రప్పించ"వలెను; దీనికి తోడు, దేవుడు అన్నాడు, "భూదిగంతములవరకు నీవు నేను కలుగజేయు రక్షణకు సాధనమగుటకై అన్యజనులకు వెలుగై యుండునట్లు నిన్ను నియమించియున్నాను" (యెష. 49:6). చెరనుండి ప్రజలను రప్పించుటలో దేవుని ఆలోచన ఖచ్చితముగా నిబంధన జనాంగములో అన్యజనులను కూడా భాగముగా స్వీకరించుటయే.

*ముగింపు.* నూతన నిబంధనలో ఈ భూసంబంధమైన దేశమును గూర్చిన వాగ్దానము ఏమియు చేయబడలేదు, మరియు క్రీస్తు యొక్క రెండవ రాకడలో యూదులు పాలస్తీనా దేశమునకు వెళ్తారని బైబిల్ ఏమి చెప్పలేదు. కొందరు నమ్మినట్లుగా వారు ఈ దేశమును స్వాస్థ్యముగా పొంది, దేవాలయమును నిర్మించి, లేదా జంతువుల బలులతో పాటు మోషే నిబంధనను తిరిగి పునరుద్ధరిస్తారని ఎటువంటి వాగ్దానము కూడా మనకు కనబడదు. లేఖనములను ఈ విధంగా ఎవరు విశదపరుస్తారో వారు ప్రవక్తలు మాట్లాడిన అసలైన చారిత్రక సందర్భమును నిర్లక్ష్యంచేసి ఆ లేఖనములకు కూడా క్రొత్తగా ఉన్న కొన్ని అపరిచిత ఆలోచనలను వాటిలోనికి చదువుతున్నారు. వారు వివరించే సంఘటనలు వేదాంత శాస్త్ర గడియారాన్ని వెనుకకు త్రిప్పి పాత నిబంధనపు నీడలలోనికి తీసుకెళ్తాయి. దీనికి బదులు, క్రొత్తదైన మరియు "శ్రేష్టమైన నిబంధన" (హెబ్రీ. 7:22) యొక్క వాస్తవికతను అభినందించి యేసు క్రీస్తు ద్వారా మనకున్న వాగ్దానములను హత్తుకోవాలి (హెబ్రీ. 7:19–8:13).

దేవుడు అబ్రాహాము యొక్క భౌతిక సంతానమునకు కనాను దేశమును ఎట్టి

షరతులు లేని లేదా ఖండితమైన వరముగా ఇవ్వలేదు. దీనికి విరుద్ధంగా, ఇశ్రాయేలీయులకు ఎన్నడు దానిపట్ల అధికారం లేదు; వారు ఎప్పుడు కూడా కాపురమున్న "పరదేశు"లు మరియు దేవుని భూమిలో "అతిథు"లు (లేవీ. 25:23; 1 దిన. 29:15). యూదా ప్రజల నాయకుల ద్వారా దేవునికి జరిగిన గొప్ప అవమానమేమనగా వారిని మరియు సమస్త మానవాళిని తమ పాపముల యొక్క నిత్య పర్యవసానముల నుండి విడిపించి తమను రక్షించుటకు వచ్చిన తన కుమారుని తిరస్కరించి ఆయనను సిలువ వేయడమే. "దేవుని రాజ్యము"లోనికి ప్రవేశించుటకు వారికి అవసరమైనది "నీటి మూలముగాను ఆత్మ మూలముగాను" కలిగే విప్లవాత్మక నూతన జన్మము (యోహాను 3:3–5; మార్కు 1:4; లూకా 3:3 చూడండి) అని వారు చూడకుండా గర్వము మరియు అహంకారము వారిని అడ్డుకున్నాయి.

ఎక్కువ భాగములో, దేవుని రాజ్యమును గూర్చిన యూదుల ఆలోచన చాలా అనిత్యమైనది, సంకుచితమైనది, మరియు దేశీయమైనది. అధికారములో ఉన్నవారు యేసును మోషే ధర్మశాస్త్రమునకు తిరుగుబా టుదారునిగా మరియు దేవుని కుమారునిగా పిలుచుకున్న ఒక దేవదూషణపరునిగా చూసారు. సాధారణ ప్రజలను నూతన దావీదు వంశపు రాజ్యముపై పెట్టుకున్న వారి నిరీక్షణను, కలను ఆసరాగా తీసుకుని వారిని తప్పుదారి పట్టించే ఒక భయంకరమైన తప్పుడు మెస్సీయగా ఆయనను వారు పరిగణించారు. అట్టి ఆలోచన రోమా ప్రభుత్వపు ఆగ్రహమును వారిపై తెచ్చి వారి జీవితములు పోకున్నను తమ అధికారపు స్థితులు కోల్పోయే ప్రమాదమున్నదని యూదుల నాయకులకు తెలుసు (యోహాను 11:47–53). వారి హృదయకాఠిన్యమును బట్టి, దేవుని కుమారుని తిరస్కరించే ఒక రాజకీయబద్ధమైన యుక్తి మార్గమును ఎన్నుకుని యేసును మరణమునకు అప్పగించారు.

అయినప్పటికీ, పౌలు ప్రకారము, ఇశ్రాయేలు ప్రజలకు ఇంకా నిరీక్షణ ఉంది. దేవుని ఒలీవ చెట్టు యొక్క సహజమైన కొమ్మలుగా ఉండి (దేవుని రాజ్యపు ప్రజలు) వారి అవిశ్వాసము వలన నరికివేయబడిన వారిగా అపొస్తలుడు వీరిని గురించి మాట్లాడాడు. అన్యజనులు ఈ చెట్టులోనికి విశ్వాసముద్వారా అంటుకట్టబడియున్నారని ఆయన వర్ణించాడు (రోమా. 11:17–20). కాబట్టి, దేవుని "దయ"ను బట్టి, ఒక వేళ యూదులు విధేయతగల విశ్వాసమునకు వస్తే, అప్పుడు వారు దేవుని చెట్టులోనికి తిరిగి అంటుకట్టబడి తద్వారా రక్షించబడతారు (రోమా. 11:22–27).

అబ్రాహామునకు ఒకప్పుడు వాగ్దానము చేయబడిన దేశమున యూదుల జాతీయ రాజ్యమును గూర్చి పౌలు రాజకీయ రక్షణను గూర్చి మాట్లాడుట లేదు. ఈ విషయాలను ఆయన గాని లేదా ఏ ఒక్క నూతన నిబంధన రచయిత గాని పస్తావించుటలేదు, మరియు అట్టి ఆలోచనలను ప్రచారం చేసే సిద్ధాంతము బైబిల్

సంబంధితం కావు.

---

## సూచనలు

[1]J. Jeremias, "נָבִיא," in *Theological Lexicon of the Old Testament*, trans. Mark E. Biddle, ed. Ernst Jenni and Claus Westermann (Peabody, Mass.: Hendrickson Publishers, 1997), 2:703. [2]ఊరులో దేవుడు అబ్రాహామును పిలచినప్పుడు బహుశా ముప్పది ఐదు సంవత్సరముల వయసుగలవాడై ఉండవచ్చు. 12:4 మరియు 16:3 ప్రకారముగా, ఈ సమయమునకు ఎనభై ఐదుకు దగ్గరగా ఉండి ఉండవచ్చు. కాబట్టి, దరిదాపుగా ఏభై సంవత్సరాలు గడిచి ఉంటాయి, కానితన భూమిని మరియు ఆస్తిని పొందుకొనుటకు ఇంకా అతనికి ఒక కుమారుడు కూడా లేదు. [3]హారాను నుండి కనాను వరకు అబ్రాహాము చేపట్టిన యాత్రలో ఈ సేవకుడు సంపాదించబడి యుంటాడు, ఇదే ఆయనను దమస్కు మార్గము గుండా వెళ్లునట్లు చేసి ఉంటుంది (12:4, 5 వచనములపై గల వ్యాఖ్యలను చూడండి). [4]NIVకు ఇక్కడ "నా సంస్థానమును వారసత్వంగా పొందుకొనేవాడు" అని ఉంది. [5]Victor P. Hamilton, "מֶשֶׁק," in *TWOT*, 1:535. [6]Alfred J. Hoerth, *Archaeology and the Old Testament* (Grand Rapids, Mich.: Baker Books, 1998), 102–3. [7]Alfred Jepsen, "אָמַן," in *Theological Dictionary of the Old Testament*, trans. John T. Willis, ed. G. Johannes Botterweck and Helmer Ringgren (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 1:308. [8]Deryck C. T. Sheriffs, "Faith," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker (Downers Grove, Ill.: InterVarsity Press, 2003), 281–82. [9]NASBలోని కొన్ని అచ్చులు *yada'*కు "సమ్మతించు" అని కీర్తన 1:6 యొక్క సూచనల భాగంలో ఉంది. ఆమోసు 3:2లో, ఈ పదము "ఎన్నుకొనబడిన" అని అనువదించబడింది. నిజానికి, *yada'* అంటే చాలా అన్యోన్యంగా "తెలుసుకొనుట," భౌతికంగా కాని (4:1) లేదా ఆత్మీయంగా కాని (హోషెయా 2:20). [10]Kenneth A. Mathews, *Genesis 11:27–50:26*, The New American Commentary, vol. 1B (Nashville: Broadman & Holman Publishers, 2005), 170.

[11]Erica Reiner, trans., "Treaty Between Ashurnirari V of Assyria and Mati'ilu of Arpad," in *Ancient Near Eastern Texts: Relating to the Old Testament*, 3d ed., ed. James B. Pritchard (Princeton, N.J.: Princeton University Press, 1969), 532. [12]Franz Rosenthal, trans., "The Treaty Between *KTK* and Arpad," in *Ancient Near Eastern Texts*, 660. [13]మెసొపొతమియలోని ప్రాచీన ప్రజలు సిరియా, లెబానోను, మరియు కనాను (పాలస్తీనా)లో ఉండే వారిని *Amurru* (అమోరీయులు, "పాశ్చాత్తులు") అని పిలిచేవారు, ఈ పదము యొక్క సాధారణ వాడుక పాత నిబంధనలో అనేక చోట్ల ఉంచబడింది. (A. H. Sayce and J. A. Soggin, "Amorites," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979], 1:113–14.) [14]తరువాత, సొదొమ మరియు గొమొర్రాలపై చేసిన నిరసన చాలా గొప్పది, ఆ ప్రదేశంలో ఉన్న అన్యజనులు కూడా చేసారు, ఎంతగా అంటే దేవుడు

దానిని ఇక భరించలేక వారిపై తీర్పును తీసుకురావాలని అనుకున్నాడు (18:20, 21). అయినప్పటికీ కూడా దేవుడు అబ్రాహాముతో సొదొమ పట్టణములో పది మంది నీతిమంతులను కనుగొనినయెడల దానిని నాశనము చేయకుందును అన్నాడు (18:32). [15]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 239. [16]R. K. Harrison, "Brook of Egypt," in *The International Standard Bible Encyclopedia*, 1:549. [17]సంఖ్యా. 34:5 మరియు యెహోషువా 15:4లో ఉన్న "ఐగుప్తు ఏరు [נַחַל, *nachal*]" బహుశాఆదికాండము 15:18లో ఉన్న "ఐగుప్తు నది [נָהָר, *nahar*]"కి సమానమైన పదముగా ఉంది, కాకపోతే ఈ వాక్యభాగాలలో వేరువేరు హెబ్రీ పదాలను ప్రయోగించారు. [18]Mathews, 177. [19]అబ్రాహాము "హారానునుండి బయలుదేరినప్పుడు డెబ్బదియైదేండ్ల యీడు గలవాడు" (12:4) మరియు16:3 సమయానికి కనానులో పది సంవత్సరములు జీవించాడు.ఈ దర్శనము జరిగినప్పుడు ఆయన బహుశా తన ఎనభైవ దశమాంకంలో ఉండి ఉంటాడు. 16:16లో హాగరు ఇష్మాయేలుకు జన్మనిచ్చినప్పుడు అతడు ఎనభై ఆరు సంవత్సరముల యీడు గలవాడు. [20]మత్తయి 1:20; 10:31; 28:5; లూకా 1:13, 30; 2:10; 5:10; 8:50; 12:7, 32; అపొ. 27:24; ప్రకటన 1:17 చూడండి.

[21]ఈ ఆలోచనకు మద్దతిచ్చిన వారిలో ముఖ్యులు: Walter C. Kaiser, Jr., *Toward Rediscovering the Old Testament* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1987), 150–55; Ronald B. Allen, "The Land of Israel," in *Israel: The Land and the People*, ed. H. Wayne House (Grand Rapids, Mich.: Kregel Publications, 1998), 24–28; and Craig A. Blaising and Darrell L. Bock, *Progressive Dispensationalism* (Wheaton, Ill.: Victor Books, 1993), 132–35. [22]A. Leo Oppenheim, trans., "The Annals of Sennacherib," in *Ancient Near Eastern Texts*, 288.